



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 02 జనవరి 2026

పేజీలు 18




## స్టేట్ బ్యాంకు

# దోపిడి దొంగలు అరెస్ట్

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....**

ఇతర రాష్ట్రాల నుంచి కానీ అనుమానాస్పద వ్యక్తులుగా ఎవరైనా కనిపిస్తే అటువంటి వారిని గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కుమార్ పేర్కొన్నారు. ప్రజలు తమ ఇల్లు, షాపుల వద్ద ,సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇటువంటి సంఘటనల్లో నేరస్థులను గుర్తించడం మరియు అరెస్టు చేయడానికి సులభ తరమవు తుందని విలేఖరుల సమావేశంలో వెల్లడించారు.

- చాలెంజింగ్‌గా తీసుకున్న హిందూపురం పోలీసులు.
- రూ.5.50కోట్లు విలువ చేసే 5500 గ్రాముల బంగారం ఆభరణాలు, కారు, ద్విచక్ర వాహనం స్వాధీనం.
- దోపిడీలో అంతరాష్ట్ర రెండవ ముద్దాయి ప్రధాన పాత్ర
- హిందూపురం పోలీసులను అభినందించిన ఎస్పీ సతీష్ కుమార్

హిందూపురం మేజర్ న్యూస్: హిందూపురం రూరల్ తూముకుంట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో బంగారు దొంగతనం కేసులో నిందితులు దొరికేశారు. హిందూపురం పోలీసులు ఈ కేసును ఛాలెంజ్గా తీసుకొని నిందితులను పట్టుకొని వారి నుంచి రూ. 5. 50 కోర్టు విలువైన 5500 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీరి నుంచి ఒక హెూండా సిటీ కారు ద్విచక్ర వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు. దొంగతనం కేసు లో ఇరువురిని



అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. హిందూపురం అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ సతీష్ కుమార్, డీఎస్పి మహేష్ వివరాలు వెల్లడించారు. హర్యానాకు చెందిన గుర్గావ్ జిల్లా మారుతి కుంజుకు చెందిన అనిల్ కుమార్ పాన్వా, రాజస్థాన్ రాష్ట్రం కరౌ జిల్లా సలంపూరు గ్రామానికి చెందిన మహమ్మద్ ఇశ్రారా?న అలియాస్ ఇశ్రార్ ఖాన్ లు బ్యాంకు దోపిడీ కేసులో క్రైమ్ నెంబర్76/2025 యు/ఎస్ 331(4), 305(ఎ) బి.ఎన్.ఎస్ హిందూపురం రూరల్ పోలీస్ పరిధిలోను తూముకుంట

02

## రోడ్డు భద్రత సామాజిక బాధ్యత

### జిల్లావ్యాప్తంగా రహదారి భద్రతా మాసోత్సవాలు ప్రారంభం



**జనవరి 1 నుంచి 31 వరకు అవగాహన, తనిఖీలు ముమ్మరం**

**జిల్లా ఎస్పీ జగదీష్!!**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదాలను నియంత్రించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి ప్రారంభించినట్లు జిల్లా ఎస్పీ. జగదీష్, తెలిపారు.ం2026 జనవరి 1 నుంచి 31 వరకు ఈ భద్రతా మాసోత్స వాలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడపడం, అతివేగం వంటి చెడు అలవాట్లే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఇంజనీరింగ్ శాఖతో సమన్వయం చేసుకుని జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించి లోపాలు సరిదిద్దే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే రవాణా శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల సహకారంతో క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

మిగతా 2లో

## వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి - ఎమ్మెల్యే



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడు తూ.. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని శ్రీవారికి ప్రత్యేక పూజలు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొత్త సంవత్సరంలో రైతులకు సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలందరూ నియోజకవర్గంలో మరి ఎంతో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఆకాంక్షిస్తూ తిరుపతి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసి ఆ భగవంతున్ని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు.



# ప్రజానేత కందికుంటకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

- కదిరిలో ఘనంగాఎమ్మెల్యే కందికుంటవెంకటప్రసాద్ జన్మదిన వేడుకలు
- నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న పార్టీశ్రేణులు, అధికారులు తరలివచ్చి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు వైనం
- ఎమ్మెల్యే కందికుంట పిలుపు మేరకు నోట్‌పుస్తకాలు, బుక్‌లు, ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన శ్రేణులు
- పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం..పేదలకు బియ్యం బస్తాల విరాళం
- ఎమ్మెల్యే కందికుంట ఫోటోలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలతో పసుపుయమమైన కదిరి పట్టణం

కదిరి, మేజర్ న్యూస్ : కదిరినియోజకవర్గ అభివృద్ధి ప్రధాత..ఇచ్చిన మాటతప్పనినేత..నియోజకవర్గ ప్రజల సంక్షేమ ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న ప్రజా నేత.. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ జన్మదిన వేడుకలను గురువారం తెదేపా పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున నిర్వహించారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ బంగ్లా నందు ఎమ్మెల్యేకు నాయకులు, కార్యకర్తలు జన్మదిన,

03

## గుండ్లపల్లి గ్రామంలో నేడు

# పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం

### పాల్గొననున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో జనవరి 2వ తేదీ శుక్రవారం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మరియు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తహసిల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ గుండ్లపల్లి గ్రామంలోని కళ్యాణ మండపం నందు ఉదయం 10గంటలకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చేతల మీదుగా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరుగునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, ఇతర అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారని కావున రైతులు, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కుక్కల స్వైర విహారం

## 50 పొట్టేలు పిల్లలు మృతి

**మూడు లక్షల రూపాయలు నష్టపోయిన రైతు తిమ్మారెడ్డి**

**గ్రామాల్లోనూ కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న గ్రామ సింహాలు**

**కుక్కల దాడికి హడాలెత్తిపోతున్న మూగజీవాల పెంపక రైతులు**

**పొట్టేలు పిల్లలు ఇన్సూరెన్స్ కోసం కాళ్లు అరిగేలా తిరిగిన కనపడని సచివాలయ సిబ్బంది**



**పామిడి మేజర్ న్యూస్ :** మండలంలో జి కొట్టాల గ్రామంలో రైతు తిమ్మారెడ్డి అనే రైతు వ్యవసాయంలో నష్టాలు రాగా పొట్టేలు పిల్లల పెంపకం చేపట్టారు. వాటి రక్షణ కొరకు జాలరి కూడా ఏర్పాటు చేసుకున్నారు. గ్రామంలో కుక్కల అధికమవడంతో జాలరి సైతం లెక్కచేయకుండా జాలరి లోపల ఉన్న 50 పొట్టేలు పిల్లలను అమాంతం కొరికి చంపేశాయి చుట్టూ జాలరి వేసి అక్కడ పొట్లి పిల్లలను పెట్టి గొర్రెలు మేపడానికి వెళ్లారు అక్కడ ఎవరు లేని సమయంలో ఊరి కుక్కలు దాడి చేసి 50 పొట్టి పిల్లలను కొరికి చంపేశాయని తమకు జీవనాధారమైన పొట్టి పిల్లలు చనిపోవడంతో రైతు కన్నీటి పర్యంతమయ్యారు రైతు ఎండనకా వాననక గొర్రెలు పొట్టేలు పైన ఆధారపడి బ్రతుకుతున్నాం అని కుటుంబమంతా కన్నీరు మున్నీరవుతున్నారు ప్రభుత్వాన్ని వేడుకుంటూ ఏదో చేతనైన సాయం చేయాలని కోరుకుంటున్నాను దీనిపై అధికారులు ప్రజా ప్రతినిధులు ఏమైనా సాయం చేయాలని కోరుకుంటున్నాను.

## గూగూడు కుళ్లాయి స్వామి ఆలయంలో వేలం పాట



**నార్పల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీ గూగూడు కుళ్లాయి స్వామి సన్నిధానం నందు శనివారం ఉదయం 10 గంటలకు వేలం పాటు నిర్వహిస్తున్నట్లు ఆలయం కార్య నిర్వహణ అధికారి సాకేతపురం శోభ తెలిపారు. వేలంపాటలో పాల్గొనువారు పూజ సామాగ్రికి 50 వేలు,సప్లయర్స్ సామాగ్రికి,50 వేలరూపాయలు మొదటనే అందించి పాటదారుని ఆధార్ కార్డు తప్పనిసరి తీసుకురావాలి ఏ పాట దారునికి ఒక సంవత్సరం గడువు ఉంటుందని తెలిపారు.

## నేటి దినపత్రిక సూర్య నూతన క్యాలెండర్లను ఆవిష్కరించిన.

**అనంతపురం బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్.**



**కూడేరు మేజర్ న్యూస్ :** అనంతపురం బిజెపి జిల్లా అధ్యక్షుడు కొను కొండ్ల రాజేష్.గురువారం అనంతపురంలోని తన కార్యాలయంలో సూర్య నేటి దినపత్రిక నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి దినపత్రిక సూర్య వాస్తవాలను నిర్భయంగా రాస్తూ అనతి కాలంలోనే విశేషణమైన ఆదరణ పొందింది అని కొనియాడాడు. సూర్య నేటి దినపత్రిక యాజమాన్యంకు ఆర్ఏం లక్ష్మీనారాయణకు, సూర్య దినపత్రిక సిబ్బంది పాత్రికేయులకు ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపిజిల్లా అధ్యక్షుడు రాజేష్‌తో పాటు బిజెపినాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత సామాజిక బాధ్యత

▸▸ మొదటి పేజీ తరువాయి

పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రహదారి భద్రతపై ప్రత్యేక ప్రచారం చేపట్టాలని తెలిపారు. హైవేలపై ఆటోలు, ఇతర వాహనాల్లో అధిక ప్రయాణికుల రవాణా అత్యంత ప్రమాదకరం అని హెచ్చరించారు. రాత్రి వేళల్లో లైట్లు లేకుండా సైకిళ్లు, ట్రాక్టర్లతో రోడ్లపై ప్రయాణించడం ప్రాణాలకు ముప్పుగా మారుతుందని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, లైసెన్స్ లేని వారు, చిన్న పిల్లలు వాహనాలు నడపడం నేరమని స్పష్టం చేశారు. వ్యక్తిగత భద్రతతో పాటు కుటుంబ సంక్షేమం కోసమే రహదారి నియమాలు ఉన్నాయని, ప్రభుత్వ సూచించిన నియమాలను పాటించాలని కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు, అతివేగంతో వాహనాలు నడిపే వారిపై కేసుల నమోదు, హెల్మెట్ ధరించని వారిపై కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా పోలీసు యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో తనిఖీలు ముమ్మరం చేసి, రోడ్డు వినియోగ దారులు, వాహనదారుల్లో విస్తృత స్థాయిలో చైతన్యం కల్పించడమే లక్ష్యం అని జిల్లా ఎస్పీ తెలిపారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో విషాదం

## హార్మోనిసిటీలో యువకుడి మృతి!

**మంగ్లీ ,జబర్దస్త్ ప్రోగ్రామ్ నడుమ కరెంట్ షాక్‌తో 19 ఏళ్ల షౌకత్ మృతి.**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగర శివారులోని రాప్తాడు సమీపంలో ఉన్న హార్మోనిసిటీలో నూతన సంవత్సర వేడుకలు విషాదంగా ముగిశాయి. అంగరంగ వైభవంగా నిర్వహించాల్సిన న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ మధ్యలో కరెంట్ షాక్‌తో ఓ యువకుడు మృతి చెందడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.షౌకత్ అనే 19 సంవత్సరాల యువకుడు స్టేజ్ సమీపంలోని సౌండ్ బాక్సుల వద్ద ఎలక్ట్రిక్ పనులు చేస్తుండగా అకస్మాత్తుగా కరెంట్ షాక్‌కు గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన యువకుడిని వెంటనే ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించినా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.వారంరోజులుగా భారీ ఏర్పాట్లుడ ఖరీదైన టికెట్లునూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని హార్మోనిసిటీలో గత వారం రోజులుగా భారీగా ఏర్పాట్లు చేశారు. ముఖ్య అతిథిగా ప్రముఖ గాయని మంగ్లీతో పాటు జబర్దస్త్ టీం హాజరవ్వగా, ప్రోగ్రామ్‌కు భారీ స్పందన లభించింది.ప్రవేశ టికెట్లను రూ.3000, రూ.2000, రూ.1000గా నిర్ణయించడంతో పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు.మృతదేహం వద్ద ఉద్రిక్తతడ ప్రోగ్రాం నిలిపివేతయువకుడి మృతిపై సమాచారం అందుకున్న బంధువులు తీవ్ర



ఆగ్రహం వ్యక్తం చేశారు."యువకుడు చనిపోయిన తర్వాత కూడా ప్రోగ్రామ్ కొనసాగించడం తగదా?" అంటూ నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ప్రోగ్రామ్‌ను నిలిపివేశారు.న్యాయం చేస్తామన్న నిర్వాహకులుమధ్యవర్తుల సమక్షంలో నిర్వాహకులు బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని, తగిన నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. దీనితో పరిస్థితి కొంత శాంతించింది.నిరాశలో ప్రేక్షకులుప్రోగ్రామ్ కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రేక్షకులు ఈవెంట్ రద్దు కావడంతో తీవ్ర నిరుత్సాహం వ్యక్తం చేశారు. నూతన సంవత్సర వేడుకలు ప్రారంభానికి ముందే ఈ దుర్ఘటన చోటుచేసుకోవడం అందరినీ కలచివేసింది. పోలీసుల విచారణడీఎస్పీ శ్రీనివాస ఆధ్వర్యంలో పోలీసులు ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. భద్రతా ప్రమాణాలు, ఎలక్ట్రికల్ ఏర్పాట్లలో నిర్లక్ష్యం జరిగిందా? అన్న కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.మరోవైపు బంధువులతో చర్చించి జబర్దస్త్ టీం తో పాటు మంగ్లీ ప్రోగ్రామ్ని ఆలస్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సమాచారం.

## స్టేట్ బ్యాంక్ దోపిడి దొంగలు అరెస్ట్

*(మొదటి పేజీ తరువాయి)*

ఎస్బిఐ బ్యాంకు నందు దొంగతనానికి పాల్పడ్డారు. ఈ కేసును చాలెంజింగ్ గా తీసుకున్న హిందూపురం పోలీసులు ఎటకేలకు 6 నెలల తర్వాత నిందితులను పట్టుకొని వారి నుంచి రూ. 5, 50,00,000/- ( ఐదు కోట్లు 50 లక్షలు రూపాయలు) విలువ చేసే 5,500 గ్రాముల బంగారు ఆభరణాలు, హోండా సిటీ కార్ {Rs.3,52,000/-ఊ, ఒక మోటార్ సైకిల్ {Rs.48,000/-ఊ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. వీటి మొత్తం విలువ రూ. 5,54,00,000 విలువ చేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు.

**కేసు పూర్వాపరాలు ఇవే..** 2025 జూలై నెల హిందూపురం సబ్ డివిజన్ పరిధిలోని హిందూపురం రూరల్ పారిశ్రామిక వాడలో తూముకుంట ఎస్బిఐ బ్యాంక్ లో జరిగినటువంటి దొంగతనంపై ఫిర్యాదు అందిన తరువాత కేసు నమోదు చేసి మొదటి ముద్దాయి అయిన అనిల్ పన్వర్‌ని ఆగష్టు నెలలో అరెస్ట్ చేసి అతని దగ్గర బ్యాంకు కు చెందిన 2 కేజీల ల బంగారం (సుమారు రెండు కోట్ల విలువ), ఒక కారు, దొంగతనం కోసం వాడిన బైక్ ను సిజ్ చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఈ కేసుని ప్రతిష్టాత్మకంగా తెసుకోనగా ఆయన పర్యవేక్షణలో. డీఎస్పీ కేవీ మహేష్ హిందూపురం రూరల్ అప్గ్రేడ్ సర్కిల్-ఇన్స్పెక్టర్ చంద్ర అంజినేయులు , చిలమతూర్ ఎస్సై మునీర్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక పోలీస్ టీములు గా శ్రమించి రెండవ ముద్దాయి అయిన మహమ్మద్ ఇష్రార్ ఖాన్ (ఏ ఇష్రార్ ఖాన్ ఏ ఇష్రార్ ఏ ఇక్రార్, వయస్సు.45 సం.లు తండ్రి మహమ్మద్ ఇక్బాల్ ఖాన్, సలంపూర్ (గ్రామము, కరౌలి జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం) పి టి వారెంట్ కింద అరెస్ట్ చేసి సరైన సమాచారం తో అతని దగ్గర 3.5 కేజీల బంగారం ను (3.5 కోట్ల విలువ) రాజస్థాన్ లో స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. అరెస్టు అయిన వీరిపై అనంతపురంలోని వన్ టౌన్, తమిళనాడులోని తిరుపూర్ జిల్లా కామాక్షికనకపాలెం తో పాటు దేశంలోని అనేక రాష్ట్రాల్లో వీరిపై 14 కేసులు ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు.

**పోలీస్ అధికారులు, సిబ్బందికి అభినందనలు...** అంతర రాష్ట్ర దొంగలను చాకచక్యంగా పట్టుకొన్న హిందూపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్స్ ను మరియు ఉమ్మడి అనంతపురం పోలీస్ సిబ్బందిని సతీష్ కుమార్ అభినందించారు. హిందూపురం డి.ఎస్.పి. కేవీ. మహేష్ హిందూపురం యుపిఎస్ ఇన్స్పెక్టర్ చంద్ర అంజినేయులు, హిందూపురం రూరల్ ఇన్స్పెక్టర్ జనార్దన్, చిలమత్తూరు సబ్ ఇన్స్పెక్టర్ మునీర్ అహ్మద్,హిందూపురం యుపిఎస్ సబ్ ఇన్స్పెక్టర్ ముని ప్రతాప్, హిందూపురం 2 టౌన్ ఇన్స్పెక్టర్ కరీముళ్ళ, హిందూపురం 1 టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ముక్బాల్ క్రైమ్ సిబ్బంది అయిన రవి, శివ ప్రసాద్, సుబ్రహ్మణ్యం, జనార్దన్, షైక్ షావలి, షాకీర్, ఆర్ ఎస్ ఐ ప్రదీప్, సింగ్ సిబ్బంది అనిల్ నాయక్ ,బాలిరెడ్డి ,వెంకటనారాయణ, శ్రీనాథ్ రెడ్డి, క్రైమ్ పార్టీకి శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అభినందించారు.

## తగ్గుపర్తిలో "పల్లె వనం" కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో "పల్లె వనం" కార్యక్రమం కింద నాయకులు, అధికారులు మొక్కలు నాటే కార్యక్రమం గురువారం నిర్వహించారు. నూతన సంవత్సరం సందరరేగా టిడిపి సీనియర్ నాయకులు రాధాక ృష?, దబ్బర వెంకట నాయుడు, పంచాయతీ కార్యదర్శి పరమేష్ పాల్గొని పల్లెవనం కార్యక్రమంలో భాగంగా విలేజ్ పార్కులో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం నాయకులు అధికారులు మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల అవి చెట్లుగా పెరిగి పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రాధాక ృష?, మాజీ సింగల్ విండో అధ్యక్షులు వెంకట నాయుడు, పంచాయతీ కార్యదర్శి పరమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ వన్నూరు స్వామి, గ్రీన్ అంబాసిడర్స్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప ఎంపీపీ సి పెద్దన్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వారి సొంత గ్రామమైన కౌకుంట్లలో ఎంపీపీ పెద్దన్న, ఆర్థిక మంత్రిని స్వగృహంలో కలిసిశాలువతో సన్మానించి, పూలు బొకే తో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మెట్టుకు శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకుడు



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, పార్టీ సమన్వయ కర్త మెట్టు గోవిందరెడ్డి, తనయుడు మెట్టు విశ్వనాథ రెడ్డిని వైఎస్ఆర్సిపి బొమ్మనహాల్ మండలం యూత్ అధ్యక్షుడు బడిగే వన్నురుస్వామి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవగిరి రామాంజనేయులు, మాజీ సచివాలయ కన్వీనర్ సింగేపల్లి సురేష్, కళాకుర్తి రామంజి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు బడిగే వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నూతన పార్లమెంట్ ఉపాధ్యక్షుడుకి ఘనంగా సన్మానం



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎంపికైన లాలేప్పను నియమించి నందుకు తెలుగుదేశం పార్టీ రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం నూతన ఉపాధ్యక్షున్ని ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకుడు కేపీ వన్నూరు స్వామి మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# " రైల్వేలో ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు.."

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు రైల్వే డివిజనల్ ప్రధాన కేంద్రంలో ముందుగా డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాకు, అదనపు డిఆర్ఎం సుధాకర్ కలిసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిఆర్ఎం పేషీ అధికారులు, సిబ్బంది, సిఎంఎస్ డాక్టర్.జి.వేణుగోపాల్ రెడ్డి, రైల్వేఆసుపత్రి వైద్యులు,సిబ్బంది,గతిశక్తి సిపిఎం రామక్రిష?, సీనియర్ డి సి ఎం మనోజ్, కమర్షియల్ విభాగం అధికారులు,సిబ్బంది, రైల్వేవిద్యుత్ విభాగాల అధికారులు కె.శ్రీనిభాస్, సుదర్శన్ రెడ్డి, సి.వీరయ్య, ఆర్.నాగేశ్వరరావు,ఆయా విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది, వై సందీప్, హెచ్ఎల్ఎన్ ప్రసాద్, జిబిఎస్ శ్రీనివాస్, డాక్టర్.శ్రావణ్ కుమార్,చంద్రశేఖర్, సూర్యనారా యణ, బి.మధుసూధన్ రావు, ఆయావిభాగాలకు చెందిన సంబంధిత అధికారులు, సిబ్బంది డి ఆర్



ఎం గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్ లకు, వివిధ విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులకు,సిబ్బంది నూతన సంవత్సరం సందరరేగా తమ తమ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రైల్వే కార్మిక సంఘాల నాయకులు, రైల్వే పెన్షనర్ల సంఘాలకు చెందిన నాయకులు, రైల్వే ఇన్స్ టిట్యూట్ పాలక మండలి సభ్యులు, రైల్వే సహకార సొసైటీ డైరెక్టర్లు, డెలిగేట్లు, తమతమ కార్యకర్తలతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందరరేగా డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ..ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వే బోర్డు నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు మరో మూడు నెలల మాత్రమే మిగిలి ఉందని కావున ప్రతి ఒక్కరూ కష్టపడి చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు.

# ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :తెలుగు దేశం పార్టీ నాయకులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్‌ను తెలుగుదేశం పార్టీ కార్యకర్త శకత్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర సందరరేగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా నియోజకవర్గ అభివృద్ధి మరియు పార్టీ బలోపేతంపై వారు చర్చించారు. కార్యకర్తలను ఎల్లప్పుడూ ఆదరించే ఎమ్మెల్యేకు శకత్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలుగు దేశం పార్టీ అభివృద్ధిలో మీ నాయకత్వం మరింత వర్ధిల్లాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# సమయపాలన.. భద్రతా ప్రమాణాలను పాటించండి.

### -రైల్వే టైం టేబుల్ ను ఆవిష్కరించిన డి ఆర్ ఎం సి ఎస్ గుప్తా..



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: రైల్వే భద్రతా విభాగాలలో పనిచే స్తున్న సిబ్బంది, సమయపాలన, భద్రతా మాణాలను, తూచ తప్పు కుండా పాటించాల ని గుంతకల్లు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో గురువారం జరిగిన వివిధ కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నా రు. ఈసందరరేగా అత్యాధునిక టెక్నాలజీతో నూతనంగా నిర్మించిన సీనియర్ డిసిఎం ఛాంబర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సమావేశ మందిరంలో నేటి నుంచి (ఈనెల 01 నుంచి) అమలులోకి వచ్చిన దక్షిణ మధ్య రైల్వే 80వ రైళ్ళ రాకపోకల సమయ/ వేళలు టైం టేబుల్ ను ఆయన ఆవిష్కరించారు. భద్రతా, సమయపాలన వంటి కీలక అంశాలను రైల్వేబోర్డు నిర్దేశిత ఆదేశాలమేరకు పనిచేయాలని ఆయన అన్నారు. కార్యక్ర మంలో ఏడిఆర్ఎం సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ జి.వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ శ్రావణ్ కుమార్,మనోజ్, జిబిఎస్ శ్రీనివాస్,అనిల్ కుమార్, కె.శ్రీనిభాస్, సుదర్శన్ రెడ్డి, ఆర్.నాగేశ్వరరావు, చంద్రశేఖర్,ఆయా విభాగాల ఉన్నతాధి కారులు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల సంక్షేమ అధికారుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ గురువారం స్థానిక రెవెన్యూ భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని వసతి గృహ సంక్షేమ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమ అధికారి ఖుష్బు కొఠారి, వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు రాము నాయక్, ప్రధాన కార్యదర్శి సూరాంజనేయులు పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో విద్యార్థుల సంక్షేమం, వసతి గృహాల అభివృద్ధి, నాణ్యమైన భోజనం, విద్యా ప్రమాణాల మెరుగుదల దిశగా అధికారులు మరింత కృషి చేయాలని సూచించారు. వసతి గృహ సంక్షేమ అధికారులు విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు.

# పెద్దవడుగూరు పిహెచ్‌సీలో ఉద్యోగి పదవి విరమణ

### ఉద్యోగి సేవలు కొనియాడిన ఆసుపత్రి సిబ్బంది ఆసుపత్రి నీ విడి పోలేక కన్నీటి పర్యంతం

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : పెద్దవడుగూరు లోని ప్రాథమిక ఆరోగ్య



కేంద్రంలో కాంట్రాక్ట్ బేసిక్ కింద పని చేస్తున్న ప్రమీల అనే ఉద్యోగిని పదవి విరమణ సందర్భంగా గురువారం ఆస్పత్రి వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. వైద్యరాలు పుష్పలత, సునీత సిబ్బంది పాల్గొని ఆమె రోగులకు చేసిన సేవలను కొనియాడారు. ప్రమీల ఉద్యోగి పదవి విరమణ తమ అందరికీ తెరని లోటు అని ఆసుపత్రి సిబ్బంది కన్నీటి పర్యంతం అయ్యారు అంతే కాకుండా తను రోగుల పై చూపే ప్రేమ అభిమానాలు ఎనలేనివి అని కొనియాడారు ఉద్యోగి ప్రమీల గారు మాట్లాడుతూ ఆసుపత్రి నాకు దైవం తో సమానమే ఇక్కడ ఉన్న ఉద్యోగులు అందరూ నన్ను ఎంతో ఆప్యాయం గా చూసుకున్నారు అని ఆనందం చేశారు అనంతరం ఆసుపత్రి సిబ్బంది ప్రమీలను పూలమాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

# సేవలో సాటిలేని పెద్దాయన గుండిగానిపల్లిలో రామచంద్రప్ప నూతన సంవత్సర కానుక

బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : రాజకీయాలంటే కేవలం అధికారం మాత్రమే కాదు, ప్రజా సేవ అని నిరూపిస్తున్నారు గుండిగానిపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రప్ప. తన పంచాయతీ ప్రజల పట్ల ఆయనకు ఉన్న అంకితభావం, ప్రేమ వెలకట్టలేనివి. నూతన సంవత్సర వేళ ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ఇప్పుడు నియోజకవర్గవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.ప్రతి ఇంటా తీపి జ్ఞాపకం : శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు స్ఫూర్తితో, రామచంద్రప్ప గుండిగానిపల్లి పంచాయతీ వ్యాప్తంగా ఒక అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కొత్త ఏడాది సందర్భంగా పంచాయతీలోని ప్రతి ఇంటికి ఒక స్వీట్ బాక్స్‌ను పంపిణీ చేసి, గ్రామస్తులందరి ముఖాల్లో చిరునవ్వులు నింపారు. పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన చూపిన ఈ అభిమానం అందరినీ ఆకట్టుకుంది.శివాలయ అభివృద్ధికి భారీ విరాళం: గ్రామ ఆధ్యాత్మిక



అభివృద్ధిలోనూ తన వంతు పాత్ర పోషిస్తూ, గుండిగానిపల్లి శివాల యం నిర్మాణానికి అభివృద్ధికి రూ.50,116ల విరాళాన్ని అందజేశారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మార్గనిర్దేశంలో మండల టీడీపీ అధ్యక్షులు శ్రీరాములు ఆధ్వర్యంలో ఈ మొత్తాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. నిజమైన ప్రజా నాయకుడు "పెద్దాయన నీకు సెల్యూట్" అంటూ స్థానిక యువత మరియు గ్రామస్తులు ఆయనపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఆపదలో ఉన్నా, పండుగ వచ్చినా నేనున్నానంటూ ముందుకొచ్చే రామచంద్రప్ప గారి లాంటి నాయకులు ఉండటం గుండిగానిపల్లి ప్రజల అదృష్టం. ప్రజల పట్ల ఆయనకున్న ఈ ఆత్మీయత కలకాలం ఇలాగే కొనసాగాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# నేడు రీ సర్వేలో పూర్తి అయిన రైతుల భూముల పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్: రీ సర్వే పూర్తి అయిన రైతుల భూములకు గ్రామ సభల ద్వారా పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు రాయదుర్గం తాసిల్దార్ తెలిపారు. శుక్రవారం ఉదయం 11:00 గం,లకు రాయదుర్గం మండలం, 74-ఉడేగోళం గ్రామంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేయనున్నారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

# హొసగుడ్డంలో గాది లింగప్ప పురాణం



డి. హిరేహళ్ మేజర్ న్యూస్ : మండలంలోని హొ స గుడ్డం లో గురువారం గాది లింగప్ప పురాణం గ్రామస్తులు ట్రాక్టర్ పై గాది లింగప్ప పురాణాన్ని ఊరేగించారు.. ఈ పురాణం కురుపులకు అత్యంత పవిత్రంగా భావించే కార్యక్రమం ఇది. ఈ కార్యక్రమంలో గుళ్ళప్ప, రామాంజనేయులు, శివకుమార్, పవన్, వీరేష్ పాల్గొన్నారు.

# ఆర్థిక మంత్రి కేశవ్ కు వెల్లువెత్తిన శుభాకాంక్షలు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం 2026 సందరరేగా రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పనులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. గురువారం ఉదయం నుంచి సాయంత్రం దాకా ఉరవకొండ పట్టణంలోని మంత్రి కార్యాలయం, కౌకుంట్లలోని మంత్రి స్వగృహంలో ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, నాయకులు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున మంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉరవకొండ తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా, ఉప తహసిల్దార్ భోగన్న గౌడ్, ఆర్ఐ రామకృష్?, విఆర్ఓ వెంకట్ నాయుడు మంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ శాఖ ఏ డి ఏ ఎస్. సత్యనారాయణ, డివిజన్ ఏవోలు రామకృష్?డు, హెచ్. పెన్నయ్య, మధుకర్ మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ డిఈఈ అంజుమన్ సర్వీన్, జేఈ విజయ్, సైట్ ఇంజనీర్ ద్క్షాయిని సిబ్బంది మంత్రి కేశవ్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం ఏసి మల్లికార్జున ప్రసాద్, పెన్నోబిలం ఈవో తిరుమలరెడ్డి, అర్చకులు ద్వారకానాచార్యులు, మయూరం బాలాజీ చార్యులు మంత్రి కేశవ్ కు నరసింహ స్వామి ఆశీర్వచనం అందించారు.



ఉరవకొండ సీఐ మహానంది , ఎస్సైలు జనార్దన్ నాయుడు, నాగ స్వామి, కాజా హుస్సేన్, ఏఎస్ఐ గురికాల శివప్రసాద్ తదితరులు మంత్రి కేశవ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆర్థిక మంత్రి తనను కలిసిన వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో అన్నింట శుభాలు జరుగుతాయని ఆశిస్తున్నామన్నారు. ప్రజలకు ఆయుష్షు, సంపూర? ఆరోగ్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు.

# నేటి నుండి రైల్వే గేట్ మరమ్మతు పనులు ప్రారంభం

యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి రాయలచెరువు యాడికి రైల్వే గేటు మరమ్మతు పనులు రైల్వే అధికారుల ఆధ్వర్యంలో సిబ్బంది నిర్వహించనున్నట్లు తహసిల్దార్ ప్రతాపరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. రైల్వే క్రాసింగ్ గేట్, రాయలచెరువు గేట్ నెంబ్ 171 నిర్వహణ పనులు నిమిత్తం రైల్వే కిలోమీటర్ 390/20-24 డి ఎన్/ఎల్ వద్ద ఉన్న రైల్వే క్రాసింగ్ గేట్ నంబర్ 171 కి అత్యవసరంగా మరమ్మతులు రైల్వే సిబ్బంది చేయనున్నట్లు, నేటి నుండి ఈ నెల ఆరవ తేదీ వరకు ఈ పనులు నిర్వహిస్తారని వారు తెలిపారు. ఈ ఎల్ సి గేట్ రోడ్డు ట్రాఫిక్‌ను మూసి వేస్తున్నట్లు ఈ ఐదు దినములు రోడ్డు ట్రాఫిక్‌ను రాయలచేరువు - వేమలపాడు - పెద్దపేట బైపాస్ రోడ్ ద్వారా మళ్లింపు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పనులు పూర్తి చేయడానికి అందరూ సహకరించవలసినదిగా తహసిల్దార్ ప్రతాపరెడ్డి కోరారు.

## సఖిసురక్షను సద్వినియోగం చేసుకోండి

### మహిళలను కోరిన మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి



రాయదుర్గం, మేజర్ న్యూస్: "ఆరోగ్యాంధ్రప్రదేశ్ " లో భాగంగా ప్రభుత్వం 35 సంవత్సరాలు పై బడిన వారికి "సఖి సురక్ష" ద్వారా నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య పరీక్షలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2, 3వ తేదీ( శుక్రవారం, శనివారం) ల్లో ఉదయం 10.30 గంటల నుండి ప్రభుత్వం తరపున ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. కావున మహళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఆర్థిక శాఖ మంత్రికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ను రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఉరవకొండ మండలం కౌకుంట్ల మంత్రి స్వగ్రామంలో కలిసి బొకే, డ్రై ఫ్రూట్స్ అందజేసి, శాలువా కప్పి పూలమాలవేసి సన్మానించారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కణేకల్ తెదేపా నాయకులు



కణేకల్, మేజర్ న్యూస్ : ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు, పయ్యావుల కేశవ్ స్వగృహం నందు కణేకల్ మండలం నాయకులు ప్రత్యేకంగా, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి, ఉరవకొండ శాసనసభ్యులు పయ్యావుల కేశవ్ కి కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కణేకల్ మండలం అధ్యక్షులు వన్నారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు లాలెప్ప, సుదర్శన్, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనందరాజులు, ఆది, బసవరాజు, చెరువు సంఘం అధ్యక్షులు రమేష్, శరబన గౌడ్, రాయదుర్గం మార్కెట్ యార్డ్ సభ్యులు చాంద్ బాషా, వెంకటేష్ చౌదరి, జైరామ్ చౌదరి, వరుణ్, మాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ను గజమాలతో సత్కరించిన రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ, సిబ్బంది





డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులను, రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తో కే క్ కోసి మిఠాయిలు పంచుకున్నారు.. గురువారం మండలంలోని మురడి ఆంజనేయ స్వామిని ఎమ్మెల్యే కాల్వ దంపతులు దర్శించుకున్నారు.. అనంతరం సీఐ వెంకటరమణ , హీరేహాళ్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి , బొమ్మనహల్ ఎస్సై నబి రసూల్ , పోలీస్ సిబ్బంది తో ఎమ్మెల్యేను భారీ గజమాలతో సత్కరించారు.. ఈ సందర్భంగా సిఐ వెంకటరమణ కు, ఎస్ఐలకు కేకు తినిపించి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.





## ప్రభుత్వ విప్‌కు శుభాకాంక్షల వెల్లువ

### ఉదయం నుండి మద్యాహ్నం వరకు వెల్లువెత్తిన జనం

రాయదుర్గం, మేజర్ న్యూస్: 2026 జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం సందరరేగా గురువారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో వివిధ మండలాల నుండి వచ్చిన పట్టణ, మండలాల కన్వీనర్లు, పార్టీ శ్రేణులు, అభిమానులు, అధికారులు, అనధికారులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అధికారులు, పార్టీ నాయకులు అభిమానంతో తెచ్చిన కేకు ను ప్రభుత్వ విప్ కట్ చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాసంఘాల నాయకులు ఎమ్మెల్యే కు పండ్లు, స్వీట్లు, పుష్పగుచ్చాలు, పూలకుండీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాదిలాగానే పూలమాలలు, బొకేలు తీసుకురావద్దని ముందుగానే ప్రకటించడంతో చాలా మంది నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేసి నూతన ఒరవడిని కొనసాగించారు. శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చిన వారికి ఎమ్మెల్యే కూడా వచ్చిన ప్రతి ఒక్కరికి కేక్ తినిపిస్తూ, ఆప్యాయతగా పలకరిస్తూ మీతో పాటు కుటుంబసభ్యులు సుఖసంతోషాలతో వుండాలని ఆకాంక్షించారు. ఐదు మండలాల రెవెన్యూ అధికారులు, మండలపరిషత్, మెప్మా, వెలుగు, ఐసీడీఎస్, సబ్ రిజిస్ట్రార్, మున్సిపల్, పంచాయితీ రాజ్, ఆర్అండ్‌బీ శాఖ, ఆర్ డబ్ల్యుఎస్ తదితర శాఖల అధికారులు పూలకుండీలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు డీఎస్పీ రవిబాబు, రూరల్ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ప్రభుత్వ విప్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పోలీస్ స్టేషన్ లో రూరల్ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో ఐదు మండలాల ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది డీఎస్పీ రవిబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వ్యవసాయ మార్కెట్ కమిటీలో కమిటీ చైర్మెన్ హనుమంతరెడ్డికి కూడా నియోజకవర్గ ప్రజలు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

**మెట్టుకుకు శుభాకాంక్షలు:** మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, వైఎస్సార్సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డికి కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పట్టణంలోని తననివాసంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కె.ఉషారాణి, మున్సిపల్ చేర్ పర్సన్ పోరాళు శిల్పతో పాటు జడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల కన్వీనర్లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డికి కూడా పార్టీ శ్రేణులు, ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చేర్ పర్సన్ పోరాళు శిల్పకు, మున్సిపల్ మాజీ చేర్మెన్ గౌని ఉపేంద్ర రెడ్డి, వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి కిష్టప్పకు వారి వారి నివాసాల వద్ద మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బందితో పాటు పురప్రముఖులు, ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.





## ప్రజానేత కందికుంటకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

*(మొదటి పేజీ తరువాయి)*

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగానే ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పెద్ద కేక్ కట్‌చేశారు.పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే కందికుంటకు పూలమాలలు వేసి, పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఉదయం 8గంటల నుంచి రాత్రి వరకు కదిరి నియోజకవర్గంతో పాటు ఆరు మండలాల్లోని తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్నిశాఖల అధికారులు తరలివచ్చి ఎమ్మెల్యేకు జన్మదిన, నూతన సంతవ్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్అండ్‌బీ బంగ్లా ఆవరణ నాయకులు, అభిమానులతో నిండిపోయింది. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపు మేరకు పుష్పగుచ్చాలు.. పూల మాలలు కాకుండా పిల్లలకు ఉపయోగపడే నోట్‌పుస్తకాలు, పెన్నులు ఇవ్వాలని పిలుపుతో.. ఎమ్మెల్యే కందికుంట శుభాకాంక్షలు తెలిపిన వారు పెన్నులు, నోట్ పుస్తకాలు, విద్యాసామాగ్రిని ఎమ్మెల్యేకు ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లలో తెదేపా నాయకులు ఎమ్మెల్యే కందికుంట ఫోటోతో కూడిన ఫ్లెక్సీలతో పసుపుయమంగా మారింది. ఎమ్మెల్యే పిలుపు మేరకు నియోజకవర్గంలోని మండలాల్లో తెదేపా నాయకు లు సేవా కార్యక్రమాల ను నిర్వహించారు. అలాగే ఆర్అండ్‌బీ బంగ్లా నందు నవధాన్యాలతో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే చిత్రలేఖనం తెదేపా నాయకులు, కార్యకర్తలను ఆకట్టుకొంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ కదిరి నియోజకవర్గ ప్రజల అభివృద్ధే చెందాలన్న ఆశయంతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కృషి చేస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్యే కందికుంటకు రానున్న రోజుల్లో మంత్రి పదవిరావడం ఖాయమని పలువురు పేర్కొన్నారు. ఎమ్మెల్యే కందికుంటకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని తెదేపా శ్రేణులు, ప్రజా ప్రతినిధులు అధికారులు, అభిమానులు ఉన్నారు.

**లోటస్ జిమ్ నిర్వాహకుడు రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం :** ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా గురువారం పట్టణంలోని లోటస్ జిమ్ నిర్వాహకుడు రమేష్ ఆధ్వర్యంలో పట్టణ సమీపంలోని హిందూపురం రోడ్డులో ఉన్న మాధవం గురుకులంలోని విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొని, విద్యార్థులకు భోజనం వడ్డించారు.మొదటగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పేదలకు బియ్యం బస్తాల పంపిణీ :** ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణ సమీపంలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్ నందు మాజీ సర్పంచ్ ఊరాతి చంద్ర, పీవీఆర్ గణేష్, మనోహర్, సద్దజయచంద్ర తదితరులు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా పేదలకు 100 బస్తాల బియ్యం బస్తాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేద మనిషి అని..ప్రజా సంక్షేమానికి,అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని, ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పేదలకు బియ్యం బస్తాలను పంపిణీ చేయడం తమకెంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు.

## జనసేన అధ్యక్షులు టిసి వరుణ్ కు శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి సి వరుణ్ ను జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం వరుణ్ స్వగృహంలో పుష్పగుచ్చం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ మహబూబ్ బీ నూతన సంవత్సర శుభాకాంక్షలు



అనంతపురం, మేజర్ న్యూస్: వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి కి రుద్రంపేట పంచాయతీ నాయకులు నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ, వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్ వలి, రుద్రంపేట చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్రాముడు, కాజా, రామ్మూర్తి అవేట బిసి సెల్ నగర ఉపాధ్యక్షుడు, పరందామ వార్డు నెంబర్ వెంకటేష్ బి సుబ్బారావు మాధవ వినోద్ రామ్మోహన్ రెడ్డి జగన్ రెడ్డి పి మల్లికార్జున ఎస్ ముత్యాలప్పలు ,,దాదు ఎర్రి నాగప్ప,, నారాయణ ఈశ్వరయ్య, అక్కమ్మ, జయమ్మ, షేక్ బార్ ఆరిఫా, నాగమణి, సిమ్మి ఎం ఎస్ ఎస్‌సభ్యులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో కందికుంట యశోదాదేవి పూజలు



**కదిరి, మేజర్‌న్యూస్ :** కదిరిశాసనసభ్యులు కందికుంట వెంకట్రప్రసాద్ సతీమణి కందికుంట యశోదాదేవి గురువారం పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట్రప్రసాద్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం అయ్యప్ప స్వామి మాలధారులకు భిక్షను ఏర్పాటు చేయడం జరిగింది.

## నెట్టికంటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పయ్యావుల కేశవ్



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్ మండలంలోని కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. పయ్యావుల కేశవ్ వారి కుటుంబ సభ్యులను ఆలయ ఈఓ మేడేపల్లి విజయరాజు, అనువంశిక ధర్మకర్త కె.సుగుణమ్మ, వేద పండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అర్చకులు వేదమంత్రాలు చదువుతూ ఆశీర్వాదచనము ఇచ్చారు. అనంతరం స్వామివారి శేష వస్త్రాము, చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 'నేటి దినపత్రిక సూర్య' క్యాలెండర్ ఆవిష్కరణ



**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** మండల కేంద్రంలో గురువారం నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను తెదేపా మండల నాయకులు ముంతిమడుగు హర్షవర్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం మండల కేంద్రంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ముంతిమడుగు హర్షవర్ధన్ మాట్లాడుతూ, నేటి దినపత్రిక సూర్య పత్రిక ఎల్లప్పుడూ నిష్పక్షపాతంగా, ధైర్యంగా, నిజాయితీతో వార్తలను ప్రజల ముందుకు తీసుకువస్తోందని ప్రశంసించారు. ప్రజాసమస్యలను నిరంతరంగా వెలుగులోకి తీసుకువస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందుతున్న పత్రికగా సూర్య ప్రత్యేక గుర్తింపు సాధించిందని అన్నారు. అలాగే, సూర్యాపేట యాజమాన్యానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ప్రజాపక్షపాతంగా, బాధ్యతాయుతమైన జర్నలిజంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పకీర రెడ్డి, మురళి గౌడ్, పకీరు, గల గణేష్, దాసరి నరేంద్ర, నాగేంద్ర, రంగయ్య పుల్లారెడ్డి, చలపతి, రవి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం నాయకులు, కార్యకర్తలు సూర్య దినపత్రిక సిబ్బందిని అభినందిస్తూ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే ఎం ఎస్ రాజును ఘనంగా సత్కరించిన ఎం ఈ ఎఫ్ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి శంకర్.....



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:** మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే టిడిపి జిల్లా అధ్యక్షులు ఎం ఎస్ రాజు ను మడకశిర లో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి దుశ్యాలవా తో ఘనంగా సత్కరించి ఈ సందర్భంగా ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సత్యసాయి జిల్లా మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి హిందూపురం శానిటరీ ఇన్స్పెక్టర్ పి. శంకర్ ఈ కార్యక్రమంలో పలువురు ఎంఈఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మమ్మ మర్రికి అంతర్జాతీయ ఖ్యాతి

### పర్యాటక ముకుటంగా తీర్చిదిద్దుతాం

### కదిరి చారిత్రక గీతాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్ న్యూస్:** పర్యాటక చిత్రపటంలో మహా భక్తురాలు తిమ్మమ్మనాటిన మర్రి చెట్టుకు అదుతేమైన చరిత్ర ఉందని, ప్రపంచ పర్యాటక చిహ్నమైన ఈ మహా వృక్షం కదిరి ప్రాంతానికి గర్వకారణమని కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకట్రప్రసాద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో "సత్య భారత్ " నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్ అధ్యక్షతన "కదనసింహం కందికుంట" గీతావిష్కరణ సభ నిర్వహించారు. ఈటీవీ పాడుతా తీయగా ఫేమ్ సుధాకర్ ఆలపించిన "కదిరంటే.. కందికుంట గుండెరా" అనే ప్రత్యేక గీతాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఆధ్యాత్మిక స్థల చరిత్ర కు సంబంధించి మరింత ప్రాచుర్యం తేవాలని సంకల్పించామని, అందులో భాగంగా తిమ్మమ్మ మర్రి, వేమన క్షేత్రాలను భావి తరాలు గుర్తుంచుకునేలా అభివృద్ధి చేస్తామన్నారు. కదిరి ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని, ప్రతి ఇంటా ఆర్థిక సుస్థిరాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈటీవీ పాడుతా తీయగా గాయకుడు సుధాకర్ మాట్లాడుతూ ప్రజల కన్నీళ్లు తుడిచే గొప్ప నాయకుడు, ఖాద్రి లక్ష్మీనరసింహుని భక్తుడు అయిన ఎమ్మెల్యే కందికుంటకు కదిరి ప్రాంతం గుండెతో సమానమన్నారు. వ్యక్తిత్వ, నాయకత్వ లక్షణాలు, సామాజిక సేవలపై ప్రముఖ కవి చంద్ర శేఖర్ రచించిన పాట గొప్పగా ఆలోచింపజేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, పూలమాల, శాలువా, సన్మాన పత్రతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో సత్య భారత్ ఫౌండేషన్ ప్రతినిధులు చింతా నాగరాజు, రమేష్, కర్షక కవి ఆకుల రఘురామయ్య, దివాకర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 3న సహజ సేంద్రియ వ్యవసాయ రౌండ్ టేబుల్ సమావేశం"



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చొరవతో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుమారస్వామి ఆధ్వర్యంలో జనవరి 3వ తేదీన వెన్యూ ఫంక్షన్ హాల్, విజయవాడ లో "సహజ సేంద్రీయ వ్యవసాయ రౌండ్ టేబుల్ సమావేశం"కు సంబంధించిన పోస్టర్ ను గురువారం కదిరి పట్టణం లో ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి విడుదల చేయడం జరిగింది. రైతులు భవిష్యత్తు, నేల ఆరోగ్యం, మన ఆహార భద్రత..ఈ మూడు అంశాలకు బలమైన పరిష్కారం సహజ సేంద్రీయ వ్యవసాయం.గత కొన్ని దశాబ్దాలుగా రసాయన ఎరువులు, పురుగు మందులపై అధిక ఆధారం వల్ల రైతు ఖర్చులు పెరిగాయి. నేల సారం తగ్గింది. ఆరోగ్య సమస్యలు పెరిగాయి. ఈ పరిస్థితిని మార్చాలనే సంకల్పంతో ప్రధాని నరేంద్ర మోదీ సహజ వ్యవసాయాన్ని దేశవ్యాప్తంగా జాతీయ ఉద్యమం గా ముందుకు తీసుకెళ్తున్నారు.పరంపరాగత్ కృషి వికాస్ యోజన, భారతీయ ప్రకృతి కృషి పద్ధతి, సస్టైనబుల్ అగ్రికల్చర్ మిషన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రైతులకు శిక్షణ, సర్టిఫికేషన్, మార్కెట్ అనుసంధానం కల్పిస్తూ ఆర్గానిక్ ఉత్పత్తులకు మంచి ధర వచ్చేలా చర్యలు తీసుకుంటు న్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డీఏ ప్రభుత్వం కూడా సహజ వ్యవసాయానికి పూర్తి మద్దతుఇస్తుంది. ఫీల్డ్ స్థాయి శిక్షణ, రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా మార్కెటింగ్, ఈ నామ్ వంటి డిజిటల్ వేదికల ద్వారా రైతులు నేరుగా మార్కెట్‌కు చేరేలా అవకాశాలు కల్పిస్తోందన్నారు.ఈ నేపథ్యంలో రైతుల కోసం సహజ రైతు సదస్సు నిర్వహిస్తున్నాం. విత్తనాల ఎంపిక నుంచి నేల ఆరోగ్యం, పశుపోషణ, సర్టిఫికేషన్, మార్కెటింగ్ వరకు అన్ని అంశాలపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించడం మా లక్ష్యం.బీజేపీ కిసాన్ మోర్చా రాబోయే రోజుల్లో ప్రతి జిల్లాలో సహజ వ్యవసాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అనుభవజ్ఞులైన రైతులు మార్గదర్శకులుగా తీర్చిదిద్దుతుంది. కేంద్ర%--%రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రతి రైతుకు చేరేలా ఒక బ్రిడ్జ్‌లా పనిచే స్తుంది. "సహజ వ్యవసాయం రైతుల భవిష్యత్తుకు అవసరమైన మార్పు."రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. నేల బాగుంటేనే మన పిల్లల భవిష్యత్తు బాగుంటుంది.ఈ మార్పులో ప్రతి రైతు భాగస్వామి కావాలని కోరుకుంటున్నాం.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమల ప్రకాష్ నాయుడు, కదిరి పట్టణ అధ్యక్షులు పీట్ల కృష?, కదిరి మార్కెట్ డైరెక్టర్ సమీవుల్లా, సురేందర్ రెడ్డి, బిజెపి నాయకులు ముచ్చుకోట్ల గోవర్ధన్, నాగ వర్ధన్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన లేపాక్షి దేవాలయం..

### ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను పరిశీలించిన చైర్మన్ రమానందన్...




**లేపాక్షి మేజర్ న్యూస్:-** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయం భక్తులతో కిటకిటలాడింది జనవరి ఒకటో తేదీన కావడంతో ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో లేపాక్షిలో పర్యటించి లేపాక్షి ఆలయంలో వీరభద్ర స్వామి, దుర్గాదేవిని దర్శించుకున్నారు అదేవిధంగా 7 సురేష్ నాగేంద్రుడు, వేలాడే స్తంభం , సీతాదేవి పాదం, నంది విగ్రహం తదితర వాటిని చూసి పర్యాటకులు ఫోటోలు దిగారు, సంవత్సరం మొదటి రోజు కావడం దాదాపు 20 వేల మంది వరకు దర్శించుకున్నట్లు చైర్మన్ తెలిపారు , అదేవిధంగా ఆలయంలో భక్తులకు ఇబ్బంది లేకుండా ఆయన కొంతమంది యువకులని నియమించి గైడ్ లాగా ఏర్పాటు చేశారు , అదేవిధంగా లేపాక్షి ఆలయం వద్ద చైర్మన్ ఆధ్వర్యంలో అన్నదానం కూడా నిర్వహించారు, ఆయనే స్వయంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు లేపాక్షి వద్ద ఉండి ప్రజలకు ఇబ్బంది లేకుండా క్యూలైన్లను పరిశీలించారు.

## ఘనంగా ఎమ్మెల్యే కందికుంట జన్మదిన వేడుకలు



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ప్రధాన నందు గురువారం కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ జన్మదిన వేడుకలను మండల కన్వీనర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులందరూ కలిసి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి నియోజకవర్గ అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించే విధంగా ఆయన మరింత సేవలు అందించాలని కోరుకుంటున్నామని తెలిపారు. అనంతరం కటారుపల్లి క్రాస్ లో తెదేపా యువత సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టువంటి ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసినటువంటి కేక్ ను నాయకుల ఆధ్వర్యంలో కట్ చేసి, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొడ్డువెలగల ప్రసాద్, మాజీ మండల కన్వీనర్ కొండయ్య, మాజీ ఎంపీపీ గంగ రాజు, బిజెపి జిల్లా కిసాన్ మోర్చాఅధ్యక్షుడు కేశవరెడ్డి, మండల జనరల్ సెక్రటరీ ఆసిఫ్, సర్పంచులు సిద్ధార్థ రెడ్డి, చంద్ర,సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజనేయులు రెడ్డి, బూత్ కన్వీనర్ నలసాని నరసింహులు, బూత్ కో కన్వీనర్ కావేటి రాము, మండల ఐటీడీపీ కో కన్వీనర్ నాగరాజు, రావూరి వేమయ్య, దాసి రెడ్డి, దొనకొండ ఆనంద్, అక్రమ్ భాష, రెడ్డి నాయక్, రమేష్, రమణప్ప నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్డీఏ ఆఫీసులో నూతన సంవత్సర వేడుకలు



శ్రీసత్యసాయి జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి ధర్మవరం నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు, బీజేపీ పార్టీ నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వచ్చిన వారు హరీష్ బాబు గారిని పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించి, పుస్తకాలు, పెన్నులు, పూల మొక్కలు, ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయం అంతా పండుగ వాతావరణాన్ని తలపిస్తూ ఉత్సాహంగా మారింది. నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ, కొత్త సంవత్సరాన్ని ఆశావహంగా స్వాగతించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలు, కొత్త అవకాశాలను తీసుకురావాలి. ధర్మవరం నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలతో, పార్టీ శ్రేణుల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింత కట్టుబాటుతో పని చేస్తాం. ప్రజలకు మరింత చేరువగా ఉండే విధంగా సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తాం అని తెలిపారు. అలాగే ధర్మవరం నియోజకవర్గ ప్రజలందరికీ, బీజేపీ పార్టీ నాయకులకు, ఎన్డీఏ కూటమి నాయకులకు, కార్యకర్తలందరికీ నూతన సంవత్సర ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

### నేటి దినపత్రిక

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ







అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నేటి దినపత్రిక సూర్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం జిల్లా కేంద్రంలో వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు ఆవిష్కరించారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం శ్రీనివాసరావు, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, వ్యవసాయ శాఖ అనంతపురం డివిజన్ ఏడిఏ జిఎం అల్తాఫ్ అలీఖాన్ లు వారి కార్యాలయాల్లో సూర్య కాలెండర్ఆలనువిష్కరించారు. వారు మాట్లాడుతూ పత్రిక రంగంలో నేటి దినపత్రిక సూర్య.. తనదైన శైలిలో వార్తలను ప్రచురిస్తూ.. అటు ప్రభుత్వాలకు, అధికారులకు, ప్రజలకు వారిదిగా పనిచేస్తూ విశేష సేవలు అందిస్తోందని కొనియాడారు. భవిష్యత్తులో సూర్య దినపత్రిక.. మరింత దినదిన అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక రిపోర్టర్ యం. మణి శేఖర్, ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు..



రామగిరి మేజర్ న్యూస్ రామగిరి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మరియు ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆరోగ్య సిబ్బంది అందరూ కలిసి కేకును కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలు ఆరోగ్య సుఖశాంతులతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

## ఎంపీ పార్థసారధికి శుభాకాంక్షలు

**- తెదేపా నాయకులు**



కనగానపల్లి మేజర్ న్యూస్ :నూతన సంవత్సర దినోత్సవం పురస్కరించుకొని ఎంపీ పార్థసారధికి గురువారం మండల తెదేపా నాయకులు ఎంపీటీసీ భాస్కర్ , పామెల్ల కొండప్ప పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల తెదేపా నాయకులు కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు

### ఎంపీ పార్థసారధికి గజమాలతో

## శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



రాప్తాడు మేజర్ న్యూస్ :హిందూపురం ఎంపీ పార్థసారధికి తెదేపా నాయకులు గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి గజమాలతో సత్కరించారు . ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో గంగలకుంట రమణ , చితకొండ బీరన్న, పామురాయి రఘు , తాటిచెర్ల లక్ష్మీనారాయణ ,సాయినాథ్ , బాబు తదితర నాయకులు పాల్గొన్నారు

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి..

**కేసు నమోదు**



గోరంట్ల, మేజర్ న్యూస్ : అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై రామచంద్ర తెలిపారు. మండలంలోని వెంకటరమణ పల్లి గ్రామానికి చెందిన చౌడిరెడ్డి(52) అను వ్యక్తి బుధవారం రాత్రి కోడూరు వైపు తన ద్విచక్ర వాహనంలో వెళుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు తెలిపారు. అయితే రోడ్డు ప్రమాదంలో చౌడిరెడ్డి తీవ్రంగా గాయపడ్డాడని, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందినట్లు తెలిపారని, మృతిపై తమకు అనుమానంగా ఉన్నట్లు మృతుడు అన్న గంగిరెడ్డి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

### నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్

## ఆవిష్కరించిన మంత్రి సవితమ్మ



గోరంట్ల మేజర్ న్యూస్ నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ను బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మంత్రి సవితమ్మ ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండడంతో పాటు సమకాలిన రాజకీయాలకు అద్దం పట్టే విధంగా నేటి దినపత్రిక సూర్య లో ప్రచురిస్తున్న కథనాలు ఎంతో బాగున్నాయన్నారు. నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి పాత్రికేయులకు సిబ్బందికి మంత్రి సవితమ్మ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గోరంట్ల పాత్రికేయులు వెంకటేష్, మండల కన్వీనర్ బాలక ృష? చౌదరి, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్ యువ నాయకులు నిమ్మల శ్రీధర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవి నాయక్ బొబ్బిలి రామ్మోహన్ సుభాన్ మహేంద్ర ఆది నరేష్ యాదవ్ శ్రీ కాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల సునీత మరిదికి (చెల్లెలు భర్త) కన్నీటి వీడ్కోలు

**అమెరికాలో గుండెపోటుతో మృతి చెందిన గుంటూరు**

**రామాంజనేయులుగురువారం ఉదయం బెంగళూరుకు పార్థివదేవం, అక్కడే అంత్యక్రియలు**



రామగిరి మేజర్ న్యూస్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మరిది (చెల్లెలు భర్త) గుంటూరు రామాంజనేయులుకి కన్నీటి వీడ్కోలు పలికారు. ఆత్మకూరు మండలం, పి.సిద్దరాంపురం గ్రామానికి చెందిన గుంటూరు రామాంజనేయులు గత నెల 24వ తేదిన అమెరికాలో గుండెపోటుతో మరణించారు. పరిటాల సునీత చెల్లెలు లక్ష్మీ భర్త అయిన రామాంజనేయులు దంపతులు బెంగళూరులో స్థిరపడ్డారు. వారి పెద్ద కుమారుడు మంజునాథ్ కు ఇటీవల కుమారుడు జన్మించగా గత నెల 13వ తేదీన రామాంజనేయులు దంపతులు అమెరికా వెళ్లారు. కుటుంబ సభ్యులంతా సంతోషంగా గడుపుతున్న సమయంలో.. రామాంజనేయులు 24వ తేదీ హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు. అమెరికా నుంచి రామాంజినేయులు పార్థివదేహం గురువారం తెల్లవారుజామున బెంగళూరులోని కెంపాపుర లోని రాయల్ ఎన్ క్లేవ్ లే అవుట్ లో ఉన్న ఆయన నివాసానికి చేరుకుంది. అక్కడ ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ధర్మవరం తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ నివాళులర్పించారు. రామాంజనేయులుతో ఉన్న అనుబంధాన్ని వారు గుర్తు చేసుకున్నారు. వీరితో పాటు పరిటాల, ధర్మవరపు, గుంటూరు వారి కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తరలివచ్చి ఆయనకు నివాళులర్పించారు. అనంతరం మధ్యాహ్నం 12గంటలకు హెబ్బాల్ సమీపంలోని ఎస్టీమ్ మాల్ ప్రక్కన ఉన్న హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు....

## ప్యాదిండి గ్రామంలో రైతులకు శిక్షణ కార్యక్రమం



చెన్నేకొత్తపల్లి:( మేజర్ న్యూస్)మండలంలోని ప్యాదిండి గ్రామంలో శుక్రవారం ఉదయం 10:00 గంటలకు రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి వ్యవసాయ సహాయ సంచాలకులు మరియు వ్యవసాయ శాస్త్రవేత్తలు హాజరై రైతులకు సాగు పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మరియు ఉద్యానవన శాఖ అధికారి కూడా పాల్గొంటారు. కావున ప్యాదిండి మరియు చుట్టుపక్కల గ్రామాల రైతులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరై శాస్త్రవేత్తల సూచనలను సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది.

## శుద్ధజల కేంద్రంను ప్రారంభించిన తెదేపా నాయకులు



రొద్దం, మేజర్ న్యూస్ : మండలంలోని దొందేపల్లి గ్రామంలో తెదేపా నాయకులు మాధవ నాయుడు శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మాధవ నాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు వీరాంజనేయులు, మండల కన్వీనర్ నరహరి, శ్రీనాథ్ చౌదరి, ఈసీ హరీష్, పవన్, అశ్వత్ నారాయణ, టైలర్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన జి ఎస్ డబ్ల్యూ డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్



**లేపాక్షి మేజర్ న్యూస్:-** లేపాక్షి మండల ఇన్చార్జ్ ఎంపీడీవోగా జి ఎస్ డబ్ల్యుఎస్ డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు , లేపాక్షి ఎంపీడీవోగా ఉన్న నరసింహమూర్తి రిటైర్డ్ కావడంతో జనవరి ఒకటో తేదీన ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఏవో కులయప్ప, డిప్యూటీ ఎంపీడీవో ( ఈఓఆర్డి) నాగరాజు క ృతజ్ఞతలు తెలిపారు.టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, జనసేన అధ్యక్షుడు బాలాజీ మధ్యాహ్నం ఇన్చార్జ్ ఎంపీడీవోలు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. వీరితోపాటు ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే కందికుంటకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటి సభ్యులు



**కదిరిరూరల్, మేజర్‌న్యూస్ :** కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ జన్మదిన వేడుకలలో భాగంగా కదిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటి చైర్మన్ యం. చౌదరితో పాటు మార్కెట్ యార్డ్ కమిటి సభ్యులు, ఉద్యోగులు ఆర్అండ్‌బీ బంగ్లా నందు ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు కమిటి కార్యదర్శి జగదీష్, పర్యవేక్షకులు నాగేంద్ర, జేఎంఎస్ కె. రామాంజినేయులు, యార్డ్ అసిస్టెంట్లు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది గౌషియా, మస్తాన్ తదితరులున్నారు.

## లేపాక్షి ఆలయం వద్ద చైర్మన్ రమానందన్ అన్నదాన కార్యక్రమం..



**లేపాక్షి మేజర్ న్యూస్ :-** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయం లో జనవరి ఒకటో తేదీ న అధిక సంఖ్యలు భక్తులు రావడంతో చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది భక్తులు భక్తిశ్రద్ధలతో, ఉపవాస దీక్షలతో దేవత మూర్తులను సందర్శిస్తున్నారని కావున దర్శనం అనంతరం భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మిత్రులు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం

### ఆలయ కమిటీ చైర్మన్ తుపాకుల భారతి రెడ్డి.



**కూడేరు మేజర్ న్యూస్:-** స్థానిక మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయము నందు గురువారం 2026 నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ చైర్మన్ తుపాకుల భారతి రెడ్డి ప్రత్యేక పూజలు అభిషేకాలు సాయి బాబా ఆలయం నందు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాయిబాబా దేవాలయం నూతన క్యాలెండర్లను భక్తాదులకు అందజేశారు. భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేసి ఉదయం నుండి సాయంకాలం దాకా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు కూడేరు మండల వ్యాప్తంగా కాక అనంతపురం నుండి భక్తులు తరలివచ్చి సాయిబాబా ఆశీస్సులు తీసుకున్నారు.

## నేటి దినపత్రిక సూర్య నూతన క్యాలెండర్లను ఆవిష్కరించిన వైకాపా బీసీ సెల్ విభాగం ఉపాధ్యక్షుడు హాలుకూరు కాంతరాజు



**అమరాపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వైకాపా రాష్ట్ర బీసీ సెల్ విభాగం ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు మరియు వారి సన్నిహితులు నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను రిపోర్టర్ కెంకెర సిద్దేశ్వర తో కలిసి ఆవిష్కరణ చేసి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి దినపత్రిక రాష్ట్రంలోనే కాకుండా క్షేత్రస్థాయిలో కూడా రోజురోజుకు ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు సాగుతుందని సూర్య కుటుంబ సభ్యులకు కూడా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, రామ్మూర్తి, చేతన్ గౌడ్, లక్ష్మీకాంతన్న, ప్రహ్లాద, రంగస్వామి, రంగనాథ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్తల నడుమ ఘనంగా నూతన సంవత్సర సంబరాలు



**తాడిమర్రి మేజర్ న్యూస్ -** మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ పిక్చర్ ప్యాలెస్‌లో తెదేపా నాయకులు ముంతిమడుగు హర్షవర్ధన్ ఆధ్వర్యంలో 2026 నూతన ఆంగ్ల సంవత్సర సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సంబరాల్లో పాల్గొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నాయకులు, కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి 2026 సంవత్సరానికి హర్షాతిరేకాలతో స్వాగతం పలికారు. అనంతరం ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం ఉత్సాహంగా, ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది. ఈ సందర్భంగా మాట్లాడిన తెదేపా నాయకులు ముంతిమడుగు హర్షవర్ధన్ మాట్లాడుతూ, రానున్న సంవత్సరం పార్టీ బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితమై పనిచేస్తామని తెలిపారు. అలాగే కార్యకర్తలందరూ ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల తెదేపా నాయకులు హర్షవర్ధన్‌ను శాలువా మరియు పూలమాలతో ఘనంగా సత్కరించారు. పార్టీ పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత, నాయకత్వాన్ని ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నూతన సంవత్సరాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

## మండల స్థాయి అధికారుల ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యం



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** గ్రామ స్థాయి అధికారులు, మండలస్థాయి అధికార సూచనలు తీసుకొని పనిచేసినప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యం అవుతుందని డివిల్డిఓ వెంకటరత్నం తెలిపారు. మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల స్థాయి అన్నిశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ రీసర్వే, స్వమిత్వ, ఐవిఆర్ఎస్ లాంటి సర్వేలని త్వరితగతి న పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను వాసులపై ద ృష్టి సారించి గ్రామ అభివ ృద్ధికి సహకరించాలన్నారు. ప్రతి రోజు గ్రామ స్థాయిలలో తడి చెత్త, పొడి చెత్త కార్యక్రమాన్ని తప్పక అమలు చేయాలన్నారు. కేజీబీవీ, బీసీ హాస్టల్లో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనలో రాజీ పడరాదని తమ ద ృష్టికి ఏమైనా వస్తే శాకపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీ ల్దార్ దేవేంద్ర నాయక్, ఎంపీడీఓ పార్థసారథి, ఈఓఆర్డి లు మాధవరెడ్డి, దేవదర్శన రెడ్డి, ఏపీఎం వెంకటనారాయణ, ఏపిఓ శ్రీధర్ రెడ్డి, విద్యాధికారి సుబ్బిరెడ్డి, ఏఓ లోకేశ్వర్ రెడ్డి, ఐసిడిఎస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చెరుకూరి గంగులయ్య



**తనకల్లు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మార్పురివాండ్లపల్లికి చెందిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చెరుకూరి గంగులయ్య గురువారం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పండ్లు, పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ, డీఆర్‌డీఏ పీడీ, జిల్లా సోషల్ వెల్ఫేర్ ఎంపవర్‌మెంట్ అధికారి, ధర్మవరం, కదిరి ఆర్డీవోలు, డీఎస్పీలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లాలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా, కుల, మత, లింగ భేదం లేకుండా సేవలు అందిస్తున్న విషయాన్ని అధికారులకు వివరించారు. ఈ సేవలను అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఆర్‌సీపీఐ జనరల్ సెక్రటరీ కోటకొండ కృష్ణప్పతో పాటు మానవ హక్కుల పరిరక్షణ సంస్థ సభ్యులు నాగేంద్ర, గోవిందు, మూర్తి, వంశీ, ఓబులేసు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంబరం అంటిన జనసేన నూతన సంవత్సర సంబరం

### నలుమూలల నుండి తరలివచ్చిన జనసైనికులు..

### టీసి వరుణ్ స్వగృహంలో పండగ వాతావరణం లో వేడుకలు



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** నూతన సంవత్సర వేడుకలు జనసేన ఆధ్వర్యంలో అంబరాన్ని అంటాయి. జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి సి వరుణ్ స్వగృహంలో పండుగ వాతావరణం లో వేడుకలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి జన సైనికులు వీర మహిళలు వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు తరలివచ్చారు. టి సి వరుణ్ కు కూటమి నేతలు, జన సైనికులు వీర మహిళలు ప్రజాసంఘాల నాయకులు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూల హారాలు, గజమాలలు, పుష్పగుచ్ఛాలు మొక్కలు శాలువాలతో వరుణ్ ను ఘనంగా సన్మానించారు. అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ వరుణ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని.. నూతన సంవత్సరంలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మరింత అభివృద్ధి చేసేందుకు



పునరంకితం అవుదామని వరుణ్ పిలుపునిచ్చారు. అనంతరం నగర అధ్యక్షులు పొదిలి బాబురావుకు పలువురు జనసేన నాయకులు కూటమి నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.లిఅహుడ అధికారుల సమక్షంలో కేక్ కట్ చేసిన చైర్మన్ టి సి వరుణ్..లినూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని అహుడ అధికారులు చైర్మన్ టి సి వరుణ్ స్వగృహానికి వెళ్లి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ వరుణ్ కేక్ కట్ చేసి, అహుడా అధికారులు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోనే అహుడాను అగ్రస్థానంలో నిలిపేందుకు అందరం సమన్వయ పరస్పర సహకారంతో కృషి చేద్దామని చైర్మన్ వరుణ్ అధికారులకు సూచించారు.

## త్యాగరాజు మందిరంలో వేడుకలు జరుపుకున్న నాయి బ్రాహ్మణ కులస్తులు



**కళ్యాణ్ దుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని త్యాగరాజు మందిరంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను నాయి బ్రాహ్మణ కులస్తుల సంఘ నాయకులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణులు. మల్లికార్జున స్వామి, మోహన్ ప్రకాష్, యోగానంద, రవి, మంజు వెంకటరమణ భీమన్న హనుమంతు తిమ్మప్ప సురేంద్ర వన్నూరు స్వామి రుద్రేశ్ బాబు ముత్తు నారాయణస్వామి మారుతి ప్రకాష్ రాజు తిప్పేస్వామి ప్రభు మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలందరూ నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు నాయి బ్రాహ్మణ కుల సంఘ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం త్యాగరాజు మందిరం నందు భారీ కేకులు కట్ చేసి వేడుకలు నాయి బ్రాహ్మణులు జరుపుకున్నారు.

## మైనార్టీల సాధికారతకు కృషి





అనంతపురం, మేజర్ న్యూస్ ఎస్సీ ఎస్టీ, బీసీ ఆయా వర్గాలతో పాటు ముస్లిం సమాజాభివ ృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వం మైనార్టీల సాధికారతకు ఎంతగానో క ృషి చేస్తున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. గురువారం ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెలోరే అసోసియేషన్ ఆల్ మేవా ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం టేబుల్ క్యాలెండర్ ను ఎమ్మెల్యే , ఎంపీ వేరువేరుగా ఆవిష్కరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూరాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల అభివ ృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకొని ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి పాటుపడుతున్నట్లు తెలిపారు. మైనార్టీల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే దిశగా తన దిశగా సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో ఉమ్మడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాదులో ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పి ఉద్యోగ అవకాశాలు కల్పించి విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఉర్దూ భాషను అభివ ృద్ధి చేసిన ఘనత చంద్రబాబు కు దక్కుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనార్టీలు నిర్లక్ష్యానికి గురైనట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.100 కోట్లు కేటాయించారని అలాగే ఇమామ్, మౌజనులకు గౌరవ వేతాన్ని కూడా తమ ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. మైనార్టీల సంక్షేమం అభివ ృద్ధి కోసం బడ్జెట్ లో సుమారు రూ . 5 , 43 3 కోట్లు కేటాయించాలని ఇబ్బంది పడకూడద ని అర్హులైన నిరుపేద ముస్లిం మైనార్టీ కుటుంబాలకు తల్లికి వందనం పథకం కింద ఎక్కువ లబ్ధి చేకూరుతున్నట్లు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల్లో కూడా ముస్లిం మైనారిటీలు లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వక్కు ఆస్తుల పరిరక్షణలో భాగంగా ఉమ్మీద్ పోర్టల్ లో నోటిఫైడ్ నమోదు కార్యక్రమం జరుగుతున్నట్టు తెలిపారు. అంతేగాక హజ్ యాత్రకులకు ప్రోత్సాహం ఉర్దూ భాషాభివ ృద్ధికి తమ ప్రభుత్వం క ృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మేవా అధ్యక్షులు షేక్ షా వలి, సెక్రెటరీ ఫారూఖ్, నాయకులు జిలాన్, ఫక్రుద్దీన్, అన్వర్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## రహదారి భద్రత
## మాసోత్సవాలకు శ్రీకారం

**కలెక్టర్ శ్యాం ప్రసాద్**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: – ప్రమాద రహిత శ్రీ సత్యసాయి జిల్లానే లక్ష్యం కావాలని, ఆ దిశగా అధికారులు బాధ్యతాయుతంగా క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు.37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని గురువారం జిల్లా రవాణా అధికారులతో కలిసి రహదారి భద్రతకు సంబంధించిన కరపత్రాలు, అవగాహన బ్యానర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను జిల్లాలో నేటి నుంచి 31 వరకు పటిష్టంగా నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రజలకు, వాహనదారులకు విస్త ృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. జాతీయ రహదారిపై హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదని స్పష్టం చేశారు. కార్లు నడిపే వారు విధిగా సీటుబెల్ట్ ధరించాలన్నారు.రహదారి సూచనలు, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడంతోనే ప్రమాదాలను తగ్గించి శ్రీ సత్య సాయి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దగలమన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత భద్రతకే కాకుండా ఇతరుల భద్రతను కూడా ద ృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని పిలుపునిచ్చారు.

## మంత్రిపయ్యావులకు వెల్లువెత్తిన నూతన సంవత్సర శుభాకాంక్షలు



కూడేరు మేజర్ న్యూస్:–ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని మంత్రి పయ్యావుల కేశవ్ స్వగ్రామమైన కౌకుంట్లలో గురువారం.నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిపయ్యావుల కేశవ్ కి శుభాకాంక్షలు కూడేరు మండల వ్యాప్తంగా భారీ సంఖ్యలో ఆయా గ్రామాల నుండి అభినందనలు తెదేపా నాయకులు కార్యకర్తల ద్వారా వెలువెత్తాయి. గురువారం ఉదయం నుంచి సాయంత్రం దాకా కౌకుంట్లలోని మంత్రి స్వగృహంలో జిల్లా మండల స్థాయి తెదేపా నాయకులు,ప్రజాప్రతినిధులు, కూడేరు మండల స్థాయి అన్ని ప్రభుత్వ శాఖ అధికారులుసామాన్య ప్రజలు పెద్ద ఎత్తున మంత్రిని కలిసి నూతనసంవత్సరశుభాకాంక్షలను తెలియజేశారు. ఆర్థిక మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ కూడా తనను కలిసిన వారితో అభిమానముతో ఆప్యాయంగా మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు మంత్రి కూడా వారికిప్రత్యేకంగా నూతన సంవత్సరంశు భాకాంక్షలుతెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అన్నింటా శుభాలు జరుగుతాయని, ఆశిస్తున్నామన్నారు. ప్రజలకు ఆయుష్షు, ఆరోగ్యాలు ఇవ్వాలని కోరుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని,తెలుగుదేశం పార్టీ పి.నారెడ్డిపల్లి గ్రామ నాయకులు నూరు కేజీల కేక అలాగే అరవకూరు గ్రామ తెదేపా నాయకులు 50 కేజీల కేకును కట్ చేసి కార్యకర్తలకు మంత్రి పయ్యావుల శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, మాజీ ఎంపీపీ బ్రహ్మయ్య, కూడేరు మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, ,కూడేరు సర్పంచ్ లలితమ్మ, చోళ సముద్రం సర్పంచ్ రమాదేవి, జయప్రకాష్ గౌడ్, కురుగుంట ప్రసాద్, పుట్ట నరేష్ ,ఎంపీటీసీలు పార్టీ అనుబంధ సంఘాల మండల నాయకులు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, నాయకులు, సామాన్య ప్రజలు భారీగా పాల్గొని నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలియజేశారు..

## నిజాలు నిర్భయంగా రాసే ఏకైక దిన పత్రిక నేటి దినపత్రిక సూర్య

**- క్యాలెండర్ ఆవిష్కరణలో నాయకులు, అధికారులు**





ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: నిజాలను నిరరేుంగా రాస్తూ సమాజాభివ ృద్ధికి సేవలు అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్న ఏకైక పత్రిక నేటి దినపత్రిక సూర్య అని పలువురు నాయకులు అధికారులు పేర్కొన్నారు. మొదట ప్రముఖ చేనేత, టిడిపి నాయకులు సందా రాఘవ, ఆయన సోదరుడు సందా రవి ఆధ్వర్యంలో 2026 నేటి సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొత్తపేట ఆది, జింకాపురుషోత్తం పాల్గొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు చేతుల మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి నందు నేటి సూర్య దినపత్రిక కేలండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోతుకుంట రాజు, సబ్ జైల్ వెంకటేష్ తదితరులు పాలొ ్గన్నారు. అనంతరం ధర్మవరం మున్సిపల్ ఛాంబర్ నందు మున్సిపల్ కమిషనర్ సాయి క ృష? చేతులు మీదుగా నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ను ఆవిష్కరించారు. కమిషనర్ తో పాటు డిపిఓ మంజుల, టిపిఎస్ విజయభాస్కర్, ఆర్ఐ లు రవి, శివ తదితరులు పాల్గొన్నారు. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ తాయన్న, దినపత్రిక సూర్య 2026 క్యాలెండర్ను అటహాసంగా ఆవిష్కరింపజేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నిజాలను నిరరేుంగా రాస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ నిష్పక్షపాతంగా, పార్టీలకు అతీతంగా, నిజాలు నిరరేుంగా బయట పెడుతూ ప్రజాభిమానాన్ని చూరగొంటున్న సూర్యాపత్రికదినదినాభివ ృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అన్నారు. అదేవిధంగా నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి,పాత్రికేయులకు, పాఠకులకు ఆయన శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేటి సూర్య దినపత్రిక సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జీవి నారాయణ, సత్య సాయి జిల్లా యాడ్స్ మేనేజర్ రమేష్ నాయుడు ధర్మవరం పిసి ఇంచార్జ్ చింతా రమణ తదితరులు పాల్గొన్నారు.





## బడుగులకు బాసటగా 'సూర్య'

గోరంట్ల, మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాలకు బాసటగా నేటిదిన ప్రతిక సూర్య నిలుస్తావుందని బిసి సంక్షేమ చేనేత జోళి శాఖ మంత్రి సవితమ్మ అన్నారు. ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆమె చేతులమీదుగా ఆవిష్కరణ చేసారు. ఈ సందరరేగా సూర్య పాటకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మాట్లాడుతు సూర్య పత్రిక ప్రారంభ దశ నుండి బలహీన వర్గాలలో చైతన్యం తేవడానికి కృషి చేస్తుందని ఎప్పటికప్పుడు నిజాలు వెలితిస్తూ ప్రజలమన్నన పొందారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ బాలక ృష? చౌదరి, రాష్ట్ర హస్త కాళల డైరెక్టర్ సోమశేఖర్, యువ నాయకుడు నిమ్మల శ్రీధర్,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవి నాయక్, బొబ్బిలి రాంమోహన్, సుభాన్, మహేంద్ర, అది, నరేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## నిజాలు నిర్భయంగా వెల్లడించటంలో సూర్య అగ్రగామి

గోరంట్ల, మేజర్ న్యూస్ : నిజాలను ఎప్పటికి అప్పుడు వెల్లడిస్తూ ప్రజలను చైతన్య పరచడంలో నేటి దిన పత్రిక సూర్య అగ్రగామిగా నిలుస్తావుందని హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి అన్నారు. నూతన సంవత్సరం సందరరేగా నేటి దినప్రతిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందరరేగా సూర్య ప్రతిక పాటకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతు సమాజ చైతన్యం కొరకు సూర్య ప్రతిక నిరంతరం పోరాడుతునే ఉంటుందని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు దేవ నరసింహప్ప, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి అశ్వార్థరెడ్డి, నరసింహులు మూర్తి, శ్రీనివాస్, పూలేరు శీనా, గంగిరెడ్డి, నరసారం జయచంద్ర రెడ్డి, బచ్చన్నపల్లి క ృష?, గోపాల్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రోళ్ల జడ్పిటిసి అనంతరాజు జన్మదిన వేడుకలు

అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 01: మండల కేంద్రంలోని స్థానిక శ్రీ సాయి విద్యానికేతన్ స్కూల్ ముంబాగాన వైకాపా నాయకులు రొల్ల జడ్పిటిసి అనంతరాజు జన్మదిన వేడుకలు అమరాపురం మండలం వైకాపా నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేవుడు మంచి ఐశ్వర్య ఆరోగ్యాలను ప్రసాదించి ముమ్ముందు ఉన్నత శిఖరాలను అవరోదించాలని వారు కోరుకుంటున్నట్లు తెలిపారు. అలాగే వారు మండల ప్రజలకు వైకాపా నాయకులకు పేరుపేరునా 2026 వ నూతన సంవత్సర హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బసవన్నపల్లి ఉగ్రప్ప, సర్పంచ్ హితేంద్ర, ఎంపీటీసీలు మదన కుంట హనుమంత రాయప్ప, నాగభూషణ్, గాలి దానే గౌడ, డీలర్ శివకుమార్, మహేంద్ర సిద్దేశ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ ఉద్యోగుల దరఖాస్తుల వివరాలు వెల్లడి



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల ఐసిడిఎస్ కార్యాలయం పరిధిలోని శింగనమల,గార్లదిన్నె,బుక్కరాయసముద్రం మూడు మండలాలలో ఖాళీగా వున్న అంగన్వాడీ ఉద్యోగాల కోసం దరఖాస్తులు స్వీకరించినట్లు సీడీపీఓ చల్లా లలిత తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోటంక అంగన్వాడీ సెంటర్ 2 అంగన్వాడి వర్కర్ కోసం ఓసి కి కేటాయించగా 3 దరఖాస్తులు వచ్చాయని, బొమ్మలాటపల్లి అంగన్వాడీ సెంటర్ 2 అంగన్వాడి వర్కర్ కోసం ఓసి కి కేటాయించగా అక్కడ 7 దరఖాస్తులు వచ్చాయని, ఆర్ఎస్ కల్లూరు అంగన్వాడీ సెంటర్ 1అంగన్వాడీ వర్కర్ ఎస్టీ లకు కేటాయించగా 2 దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. అదేవిధంగా అంగన్వాడీ హెల్పర్ కోసం బుక్కరాయసముద్రం అంగన్వాడీ సెంటర్1 బిసిఈ కి కేటాయించగా 3 దరఖాస్తులు వచ్చాయని,శింగనమల అంగన్వాడీ సెంటర్ 3 అంగన్వాడీ హెల్పర్ కోసం బీసీఏ కీ కేటాయించక 9 దరఖాస్తులు వచ్చాయని,రోటరీపురం అంగన్వాడీ సెంటర్1 అంగన్వాడీ హెల్పర్ ఓసి లకు కేటాయించగా 4 దరఖాస్తులు వచ్చాయని, గుజ్జల సరళాదేవి నగర్ అంగన్వాడీ హెల్పర్ కోసం బీసీ బి కి కేటాయించగా ఒకే ఒక దరఖాస్తు వచ్చిందని తెలియజేశారు. చెన్నమరాయనపల్లి అంగన్వాడీ సెంటర్ అంగన్వాడీ హెల్పర్ ఎస్టి లకు కేటాయించగా అక్కడ ఒక దరఖాస్తు వచ్చిందని తెలియజేశారు. చిన్నజలాలపురం అంగన్వాడీ సెంటర్ 2 అంగన్వాడీ హెల్పర్ ఎస్సీ గ్రూప్ 3 కి కేటాయించగా అక్కడ ఎటువంటి దరఖాస్తులు కూడా రాలేదని తెలియజేశారు .ఆర్ఎస్ కల్లూరు 1 అంగన్వాడీ సెంటర్అంగన్వాడీ హెల్పర్ ఈడబ్ల్యూఎస్ కేటాయించగా అక్కడా కూడా అక్కడ దరఖాస్తులు రాలేదని సీడీపీఓ తెలియజేశారు.

## పేదలక్కు దుప్పట్లు పంపిణీ.



కుందుర్పి మేజర్ న్యూస్ మండల కేంద్రశీలో కుసుమగిరి రైతుఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో గురువారం పలువురు పేదలు మరియు వృద్ధులు వికలాంగులకు ఉచితంగా దుప్పెట్లను పంపిణీ చేశారు. బ్రహ్మ సమాజ్ సహకారంతో మండల కేంద్రంలోని కుసుమగురి ఉత్పత్తిదారుల కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయంలో సీఈవో డిఎం నరసింహమూర్తి ఆధ్వర్యంలో అనేకమంది ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిజవల్లి బాబు, లక్ష్మణమూర్తి, అనేకమంది ప్రజలు పాల్గొన్నారు

## ఉషశ్రీ చరణ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జయరాం నాయక్



గోరంట్ల, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ కు జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పెనుకొండలోని ఆమె నివాసానికి వెళ్లి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి హేమ సుందర్ రెడ్డి, కరవాలపల్లి తాండ ఎంపీటీసీ నాగే నాయక్, సచివాలయం కన్వీనర్ బాబు నాయక్ పాల్గొన్నారు.

## మంత్రి సవితమ్మకు శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకులు




గోరంట్ల, మేజర్ న్యూస్ : నూతన సంవత్సర పురస్కరించుకొని రాష్ట్ర బిసి సంక్షేమ చేనేత జోళి శాఖ మంత్రి సవితమ్మ మండలం మైనార్టీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్ ఆధ్వర్యంలో పెనుకొండలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు అల్లాభాకాష్ మాజీ వార్డ్ మెంబెర్ ఫయాజ్ ఫిరోజ్ ఖాన్ ముజహిద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సవితమ్మకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపిపి విద్యాధరణి



గోరంట్ల, మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం సందరరేగా రాష్ట్ర మంత్రి సవితమ్మకు మాజీ యంపిపి నిమ్మల విద్యాధరణి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పెనుగొండలోని ఆమె కార్యాలయనికి వెళ్లి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అలాగే హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి కదిరి శాసనసభ సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కలసి పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వ ృషభ దేవుడు, దేవాంగం నరేష్, నాగమణి, యువ సైన్యం సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి సవితమ్మకు శుభాకాంక్షలు తెలిపి నిమ్మల శ్రీధర్




గోరంట్ల, మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం సందరరేగా రాష్ట్ర మంత్రి సవితమ్మకు తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకుడు నిమ్మల శ్రీధర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పెనుగొండలోని ఆమె కార్యాలయానికి వెళ్లి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీనివాసులు, సుభాహన్, సుధాకర్, మహేందర్, ఖలీం, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన హీరేహాళ్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని తన సిబ్బందితో కలిసి రాయదుర్గం గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. వెంకటరమణకు, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి గురువారం సర్కిల్ కార్యాలయం నందు పుష్పగుచ్ఛం అందించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.. హెడ్ కానిస్టేబుల్ కే. శ్రీనివాసులు, గంగన్న, ధనంజయ, పోలీసులు కృష్ణారెడ్డి, నాగ రాజు, రంగారెడ్డి, అశోక్‌రెడ్డి, రామాంజనేయులు, కిషోర్, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలిపిన మురడి ఎంపిటిసి సభ్యులు తలారి గంగాధర్



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకుని మండలంలోని మురడి ఎంపిటిసి సభ్యుడు క్లస్టర్ ఇంచార్జ్ తలారి గంగాధర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలిపారు.. గురువారం మండలంలోని మురడి ఆంజనేయస్వామి ఆలయంలో గ్రామస్తులతో కలిపి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు , మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి సోమలాపురం ఎంపీటీసీ సభ్యుడు మొండి మల్లికార్జున, ఆలయ మాజీ ధర్మకర్త వెంకటరెడ్డి, టీడీపీ నాయకులు చన్న వీర, దొడగట్ట రామాంజనేయులు, తమ్మేపల్లి జయరాం, గోపాల్, నాగలాపురం మల్లీ గౌడ, చర్లపల్లి మల్లికార్జున, మాకాసి వెంకటేశ్, బోయ నాగ, మీసేవ మరెన్న, నాగయ్య, మురడి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పార్టీ మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : రాయదుర్గం అభివృద్ధి ప్రదాత, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మండల పార్టీ అధ్యక్షులు కాదలూరు మోహన్ రెడ్డి.. అనంతరం ఎమ్మెల్యేను పూలమాలలతో, ఘనంగా సత్కరించి, ఆంగ్ల నూతన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొడగట్ట రామాంజనేయులు, కాదలూరు తెదేపా నాయకులు, చెర్లోపల్లి మల్లీ పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండల రెవెన్యూ కార్యాలయంలో నూతన ఆంగ్ల సంవత్సరం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందరరేగా తహాసిల్దార్ సి మునివేలు మాట్లాడుతూ 2025 వ సంవత్సరంలో ఎదురైన చేదు జ్ఞాపకాలను చెరిపి వేసి 2026 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రతి ఒక్కరు ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని అన్నారు. అనంతరం 2026 కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. రెవిన్యూ సిబ్బంది తహాసిల్దార్ ను కలిసి బొకేలు, డ్రై ఫ్రూట్స్ పండ్లు శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ మండల అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ తరలివచ్చిన మండల నాయకులు కార్యకర్తలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : తమ అభిమాన నాయకుడైన తెదేపా పార్టీ మండల అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి కి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు అభిమానులు.. కాదలూరు లోని తన స్వగ్రామంలో గురువారం తన అభిమానులు, తెదేపా కార్యకర్తలు నాయకులు, మోహన్ రెడ్డికి పూల మాలలతో శాలువాతో ఘనంగా సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.. పార్టీ మండల ఉపాధ్యక్షులు దొడగట్ట రామాంజనేయులు, చెరువు సంఘం ఉపాధ్యక్షుడు సుంకన్న, దొడగట్ట గ్రామస్తులు ఉన్నారు..

## రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ గొడసలపల్లి హనుమంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన దొడగట్ట మాజీ సర్పంచ్ రామాంజనేయులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ గుడసల పల్లి హనుమంత్ రెడ్డిని ఘనంగా, పూలమాలలతో శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దొడగట్ట మాజీ సర్పంచ్ బోయ రామాంజనేయులుసంఘ ఉపాధ్యక్షుడు సుంకన్న, చెరువు సంఘ ఉపాధ్యక్షుడు సుంకన్న, దొడగట్ట గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మండల జాయింట్ సెక్రెటరీ కల్యం తిప్పే స్వామి, నాయకులు.

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని



ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులను కల్యం తెదేపా నాయకులు ఘనంగా పూలమాలతో, శాలువాతో సత్కరించారు.. మండల జాయింట్ సెక్రెటరీ కల్యం తిప్పేస్వామి ఆధ్వర్యంలో గ్రామం నుంచి 100 ద్విచక్ర వాహనాల్లో వచ్చి శుభాకాంక్షలు ఎమ్మెల్యేకు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బంకు పరమేష్, మాజీ సర్పంచ్ పరమేశ్వరప్ప, పంచర్ గంగన్న, బొమ్మన్న, జైరాం, హనుమేష్, భరత్, రమేష్, బుల్లెట్ రుద్రయ్య, మంజు, తదితరులు పాల్గొన్నారు.



## కోడి పందేలపై పోలీసుల మెరుపు దాడులు

### 5 కోడి పుంజులు.. తొమ్మిది మంది వ్యక్తులను అదుపులకు తీసుకున్న పోలీసులు

తలుపుల మేజర్ న్యూస్ : తలుపుల మండలంలోని ఎగువ నిగ్గిడి శివారు ప్రాంతంలో కోడి పందెం ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో గురువారం సాయంత్రం తలుపుల ఎస్సై చెన్నయ్య, పోలీస్ సిబ్బంది కలిసి మెరుపుదాడి నిర్వహించారు. పోలీసుల దాడిలో కోడిపుంజులు, రూ. 2290 నగదు, 9 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వీరిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ఎక్కడైనా అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై చెన్నయ్య హెచ్చరించారు. ఎక్కడైనా కోడి పందెం, పేకాట ఆడుతున్నట్లు తెలిస్తే ప్రజల తమకు సమాచారం ఇవ్వా లని.. సమాచారం ఇచ్చిన వారి వివరాలను రహస్యంగా ఉంచుతామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీమాంధ్ర మీదుగా తిరిగే మరికొన్ని ప్రత్యేక రైళ్లు ఫిబ్రవరి వరకు పొడిగింపు..



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: సీమాంధ్ర మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను ప్రయాణీకుల సౌకర్యార్థం ఫిబ్రవరి ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుండి తిరుపతి వెళ్ళే నంబర్ 08583 ప్రత్యేక వీక్లీ ఎక్స్ ప్రెస్ ను ఫిబ్రవరి 23 వరకు, తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్ళే నంబర్ 08584 ప్రత్యేక వీక్లీ ఎక్స్ ప్రెస్ ఫిబ్రవరి 24 వరకు పొడిగించారు. అలాగే విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్ళే నంబర్ 08547 మరో ప్రత్యేక వీక్లీ ఎక్స్ ప్రెస్ ను ఫిబ్రవరి 25 వరకు, తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్ళే నంబర్ 08548 వీక్లీ ఎక్స్ ప్రెస్ ఫిబ్రవరి 26 వరకు పొడిగించారు. విశాఖపట్నం నుంచి చర్లపల్లి వెళ్ళే నంబర్ 08579 ప్రత్యేక వీక్లీ ఎక్స్ ప్రెస్ ను ఫిబ్రవరి 27 వరకు, తిరుగు ప్రయాణంలో చర్లపల్లి నుంచి విశాఖపట్నం వెళ్ళే నంబర్ 08580 వీక్లీ ఎక్స్ ప్రెస్ ఫిబ్రవరి 28 వరకు పొడిగించామన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామం లో వెలిసిన ఆంజనేయస్వామి దేవాలయ ంలో గురువారం నూతన సంవత్సరం సందరరేగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి విశేషంగా పంచా మృత అభిషేకం, విశేషంగా పుష్పాలం కరణ, మహా పూరా?హుతి మహా మంగళ హారతి ప్రాకారోత్సవము నిర్వహించారు. సందరరేగా ఆంజనేయ స్వామి మూలవిరాట్ కు వివిధ పుష్పాలతో సుందరం గా అలంకరించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాద్ వినియోగము, అన్న ప్రసాద సమస్త భక్తాదులు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాద్ స్వీకరించి ఆంజనేయస్వామికి అనుగ్రహం పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలించే కాక కరా?టక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజలు అభిషేకాలు చేయించుకుని మొక్కుబడులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోటెత్తిన ప్రజాభిమానం



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : నూతన సంవత్సర వేడుకల సందరరేగా స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలిపేందుకు రాయదుర్గం మండల పరిధిలో అన్ని గ్రామాల నుండి ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి తమ అభిమానాన్ని చూపించుకోవడంలో పోటెత్తారు . గురువారం ఉదయం నుండే ఎమ్మెల్యే నివాసం జనసందడిగా మారింది. స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహం వద్దకు వివిధ గ్రామాల నుండి వచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేతో కేక్ కట్ చేయించి ఆనందం పంచుకొన్నారు. పూలమాలలు, శాలువాల బదులు పిల్లలకు ఉపయోగపడేలా పెన్నులు, పెన్సిల్లు, నోటు పుస్తకాలు అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తనను కలవటానికి వచ్చిన వారితో కలిసి ఎమ్మెల్యే ఫోటోలు దిగుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ?తనపై ఇంతటి అభిమానాన్ని చూపిస్తున్న కార్యకర్తలకు, ప్రజలకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియచేశారు. ఈ నూతన సంవత్సరం అందరి ఇళ్లల్లో సుఖశాంతులు, అభివృద్ధి తీసుకురావాలని కోరుకుంటున్నట్లు ఆశాభావం వ్యక్తపరిచారు. ప్రజలకు అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తాననీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి విజయకుమార్ మండల కన్వీనర్ ఎంఆర్ఎఫ్ హనుమంతు సర్పంచులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ ను ఆ సంఘం గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ శ్రీధర్ బాబు ఆదర్వములో గౌరవ జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఈబి దేవి, జిల్లా క్షయ నివారణా అధికారి డాక్టర్ జయలక్ష్మి, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ గంగాధర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గిరిజా మనోహర్ రావు, ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ ఆర్ సుధీంద్ర, జిల్లా ఎన్ జీ ఓ సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చంద్రమోహన్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందరరేగా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ హెచ్ ఎం సంఘం క్యాలెండరును సమకూర్చిన ప్రముఖ అనంతపురం నగర ఊపిరితిత్తుల వ్యాధి నిపుణుడైన డాక్టర్ సుధీంద్ర కి ఆ సంఘం ఉద్యోగులు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఈబి దేవి చేత చిరు సన్మానం చేయడమైనది. ఈ కార్యక్రమములో సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసుల రెడ్డి, ట్రెసరర్ జయవర్ధన్ రెడ్డి, శ్రావణి, మహేష్, నాగమణి, అనూష, ఉమా మహేశ్వరి, నాగరాజు, ఖాదర్, సూరి, సుమన్, శివ కుమార్, రామలింగం జిల్లా క్షయ నివారణా కార్యాలయ ఉద్యోగులు నాగన్న,వేమారెడ్డి, ముషారాఫ్ జాన్, సావిత్రి, సుదర్శన్ శర్మ, జ్యోతి బోస్, రేఖ,వెంకటేష్, సురేష్, వినయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

### ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు ఘన స్వాగతం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణ శివారు జాతీయ రహదారి పక్కన హనుమాన్ నగర్ ప్రాంగణంలో మాజీ సర్పంచ్, తెదేపా నాయకులు బోధపాటి గోవిందప్ప ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం నూతన ఏడాది వేడుకలకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాజీ సర్పంచ్ గోవిందప్ప ఆధ్వర్యంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు మంత్రి కేశవ్ కు బాణసంచా పేల్చుతూ ఘన స్వాగతం పలికారు. మంత్రి కేశవ్ నూతన సంవత్సర వేడుకల సందరరేగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. వేడుకలకు హాజరైన లత్తవరం, లత్తవరం తండా పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రి కేశవ్ కు నూతన ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొర్రపాటి మల్లికార్జున, మఠం గంగాధర్, గోనుగుంట్ల భాస్కర్, వంకలపాటి మోహన్, వన్నెల రామకోటి, తెదేపా నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కాలమానిని... ఆవిష్కరించిన ఆర్థిక మంత్రి కేశవ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కాలమానిని ఆర్థికమంత్రి వయ్యావుల కేశవ్ సంఘం ప్రతినిధులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. మండలంలోని మంత్రి కేశవ్ స్వగృహం పెద్ద కౌకుంట్లలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు ఆయనను కలిశారు. అధ్యక్షులు చాపిరి ఎర్రి స్వామి, కార్యదర్శి వసికేరి మహేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ సత్యప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ లు తిరుపాల్ నాయక్, లోకేష్, ట్రెజరర్ భరత్ రాజ్, జాయింట్ సెక్రెటరీ అహ్మద్, మల్లికార్జున ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ను కలిసి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆర్థిక మంత్రి పయ్యావుల ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్

### నూతన సంవత్సరం వేళ కూడా అభాగ్యులను ఆదుకొనేందుకు ముందుకొచ్చిన బద్దే నాయక్

### నిరుపేద కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సాయం అందజేత

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం వేళ వేడుకలకు దూరంగా, కష్టాల్లో ఉన్న ఒక నిరుపేద కుటుంబాన్ని ఆదుకుని ఇనిసేనీటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ తన ఉదారతను చాటుకున్నారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఒక కుటుంబానికి భరోసా కల్పించి, సామాజిక సేవలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. శెట్టూరు మండలం కనుకూరు గ్రామానికి చెందిన పూజారి నాగేష్ (36) గత ఆరు నెలలుగా కాలేయ వ్యాధితో పోరాడుతూ ఆదివారం కన్నుమూశారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న నాగేష్ మరణంతో ఆయన భార్య మరియు నలుగురు కుమార్తెలు వీధిన పడ్డారు. పెద్ద కుమార్తె అనిత ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఈ సందరరేగా బద్దే నాయక్ తక్షణమే స్పందించి ఇనిసేనీటీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆ కుటుంబానికి రూ.50వేలు ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ఆ కుమార్తెల చదువులకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో?



నూతన సంవత్సరం వేళ అభాగ్యులను ఆదుకొనేందుకు శెట్టూరు మండలం మాకొడికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ ఖాన్, శ్రీనివాసులు చేతుల మీదుగా ఈ నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. కొత్త ఏడాది వేళ ఆడంబరాలకు పోకుండా, ఆపదలో ఉన్న పేద కుటుంబాన్ని ఆదుకున్న బద్దే నాయక్ ని గ్రామస్తులు మరియు మండల ప్రజలు అభినందిస్తున్నారు. "నిజమైన సేవకుడికి ఉండాల్సిన లక్షణం ఇదే" అంటూ ఆయనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ?ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అబ్దుల్ వాహబ్, తిప్పేస్వామి, సాయినాథ్, రాము, మహేష్, ఓబులేష్, అజయ్ తో పాటు ఉపాధ్యాయులు రమేష్, గురుస్వామి మరియు గ్రామ సర్పంచ్ కావేరి వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

### తెదేపా కార్యాలయంలో

## కొత్త ఏడాది కోలాహలం

### హాజరైన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక తెదేపా కార్యాలయంలో కొత్త ఏడాది 2026 వేడుకలను పురస్కరించుకొని కోలాహలం నెలకొంది. గురువారం ఉదయం తెదేపా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు. మంత్రి పయ్యావుల పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేకు కోసి నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ 2026 సంవత్సరం రాష్ట్రానికి మరింత అభివ ృద్ధి, ప్రజలకు శ్రేయస్సు, సంక్షేమం తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉరవకొండ నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందడుగు వేస్తూ, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాల అమలులో ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. నూతన సంవత్సరం సందరరేగా నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. అధికారులు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



నూతన సంవత్సర వేడుకలకు హాజరైన ఆర్థిక మంత్రి కేశవ్ కుమారులు విక్రమ సింహ, విజయసింహ పార్టీ నాయకులు, కార్యకర్తలను పలకరిస్తూ వారితో నూతన ఏడాది 2026 ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు దేవినేని పురుషోత్తం, రేగాటి నాగరాజు, ప్యారం కేశవానంద, పెద్దకోట్ల రాజేష్, వరప్రసాద్, చావాలా అల్లా బకాష్, భగవాన్, నిరంజన్ గౌడ్, ఎర్రగుంట్ల వెంకటేశులు, ఇంద్రావతి సుధాకర్, ఓబులేసు, పెద్ద ముష్టూర్ రామక ృష?, పల్లాహరి, కండక్టర్ తిమ్మప్ప, మీనుగ రామాంజనేయులు, నిమ్మల ప్రసాద్, బెస్ట్ నాగన్న, పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మినీ నీటి ట్యాంక్ ప్రారంభం.. ప్రజా సేవే లక్ష్యం

### - సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున

### ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలతో గ్రామాల్లో అభివృద్ధి బాట సంతే కొండాపురంలో హరిజనవాడ నందు తాగునీటి కష్టాలకు చెక్...

**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** మండలంలోని సంతే కొండాపురం గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రజలు చాలా ఏళ్ల నుండి ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య కు శాశ్వత పరిష్కారంగా ఇబ్బందులను తీర్చేందుకు ఏర్పాటు చేసిన అదనపు నీటి ట్యాంక్ను గురువారం ఘనంగా ప్రారంభించారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున ఈ నీటి ట్యాంక్ను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున మరియు సింగిల్ విండో అధ్యక్షులు అంకె ఓబులేష్ కలసి ట్యాంక్ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నిరంతరం కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే ఈ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల ప్రాథమిక అవసరాల తీర్చడమే ధ్యేయంగా గ్రామ పంచాయతీ పనులు చేపడుతోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలిద్దాం

### ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాల్యవివాహాలను సమూలంగా నిర్మూలించి, బాల్య వివాహాల రహిత అనంతపురం జిల్లాగా మారుద్దామని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి బాల్య వివాహ విముక్త భారత్ 100 రోజుల క్యాంపెయిన్ లో భాగంగా ఆర్థిక మంత్రి కేశవ్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. తొలుత మంత్రి కేశవ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా బాల్య వివాహాల నియంత్రణ అవగాహన పోస్టర్ను ఆర్థిక మంత్రి పయ్యావుల సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి, సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. గ్రామస్థాయి నుంచి బాల్యవివాహాలు ఎక్కడ జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల అధికారులకు కేశవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాజేశ్వరి, అరుణ, రబియా, పుష్ప, విజయ, పద్మ, సురేఖ, టైపిస్టు ధన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## బీమ్ కోరేగావ్ స్ఫూర్తితో ఉద్యమాలు చేద్దాం - ఎస్సీ ఎస్టీ జేఏసీ గోపాల్

కంబదూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న డాక్టర్ బిఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జేఏసీ గోపాల్ మాట్లాడుతూ 1818 జనవరి 1 స్వేచ్ఛ, సమానత్వం, కోసం 500మంది మహారులు 28,000మంది పీశ్య సైన్యం ని ఓడించడం జరిగింది. ఇందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం అంబేద్కర్ విజయ్ దివాస్ నిర్వహించారు. మరియు భారత సైన్యం లో మహర్ రెజ్మెంట్ ఏర్పాటు చేయడం మహావీరులు పౌరుషనికి ప్రతీకారం అన్నారు. ప్రతి ఒక్కరు భీమ్ కోరేగావ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంబదూరు ఎస్సీ, ఎస్టీ జేఏసీ మండల అధ్యక్షుడు గోపాల్ రాయలసీమ విద్యార్థి వెంకీ మరియు జేఏసీ నాయకులు ప్రధాన కార్యదశి నాగరాజు, వార్డు రాజు, నరసింహులు, జేఏసీ మండల కార్యదర్శి బాలు, మధు, కార్యకర్తలు, దళితులు, పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎరుకల మండల అధ్యక్షుడు ములకనూరు సుబ్బరాయుడు



కంబదూరు, మేజర్ న్యూస్ : 2026వ నూతన సంవత్సరం సందర్భంగా కంబదూరు మండల కేంద్రంలోని పావగడ రోడ్ లో పాత పెట్రోల్ బంక్ వద్ద ఉన్న ఏకలవ్య విగ్రహం వద్ద ఎరుకల సామాజిక కుల సోదరులు, ఆ సంఘ నాయకులతో కలసి గురువారం కేక్ కట్ చేసి, మండల ప్రజలకు కంబదూరు మండల ఎరుకల సేవా సంఘం అధ్యక్షుడు ములకనూరు సుబ్బరాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రబండ వెంకటేశులు, ఎర్రబండ మర్రిస్వామి, కుర్లపల్లి దుర్గప్ప, రాళ్ళపల్లి భాస్కర్, వేపకుంట తిప్పేస్వామి, అండేపల్లి జయరాం తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ ఆవరణములో మొక్కలు నాటిన తహసిల్దార్



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా బొమ్మనహాల్ రెవెన్యూ కార్యాలయం ఆవరణంలో తహసిల్దార్ సి మునివేలు మొక్కలు నాటారు. కొత్త సంవత్సరం గుర్తింపుగా ఈ మొక్కలు నాటడం జరిగిందని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎస్పి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు- పాత్రికేయులతో కలిసి కేక్ కట్ చేసిన ఏఎస్పి




తాడిపత్రి, మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణంలోని ఏఎస్పి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. 2026 నూతన సంవత్సరం పురస్కరించుకొని ఏఎస్పీ రోహిత్ కుమార్,రూరల్ సీఏ శివగంగాధర్ రెడ్డి పాత్రికేయులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం పాత్రికేయులకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. పాత్రికేయులతో కలిసి న్యూ ఇయర్ వేడుక జరుపుకోవడం పై ఏఎస్పి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి రిపోర్టర్ లు కన్నా, మధు, రాంమోహన్ రెడ్డి, దిలీప్,సుబ్బా రెడ్డి, రంగ నాయకులు, నాగరాజు, రాము, పుల్లయ్య, అనిల్, ప్రసాద్, మధు, తదితర విలేకరులు పాల్గొన్నారు.

## కూటమి నాయకులు చేసిన అక్రమాలకు తగిన మూల్యం చెల్లించక తప్పదు...ఆలూరు సాంబశివారెడి

శింగనమల,మేజర్ న్యూస్ : వైసీపీ ప్రభుత్వం రాగానే కూటమి నాయకులు చేసిన అక్రమాలకు తగిన మూల్యం తప్పదని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి తెలియజేశారు.శింగనమల నియోజకవర్గంలోని యల్లనూరు మండల కేంద్రంలో టిడిపి నాయకుల దాడిలో గాయపడిన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, జెడ్పిటిసి బోగాతి ప్రతాప్ రెడ్డిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి పరామర్శించారు.వైసీపీ కార్యకర్తలు, నాయకులపై దాడి చేసింది టిడిపి నేతలేనని ఆధారాలతో స్పష్టంగా కనిపిస్తుంటే వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనీ చర్యలు శూన్యం అని తెలిపారు.శింగనమల నియోజకవర్గంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అభివృద్ధిని మరిచి 'రెడ్ బుక్ రాజ్యాంగం' అమలు చేస్తోందని తీవ్ర విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ భయభ్రాంతుల పాలనకు కూటమి శ్రీకారం చుడుతోందని తెలిపారు.పచ్చ మీడియా వక్రీకరణలు హాస్యాస్పదం, టిడిపి దాడిని దాచిపెట్టి, వైసీపీపై



నిందలు మోపే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని తెలిపారు.అధికార దుర్వినియోగానికి, దాడుల రాజకీయాలకు వైసీపీ మౌనంగా ఉండదని తెలిపారు.టిడిపి దౌర్జన్యకాండకు పోలీసు వ్యవస్థ కూడా వత్తాసు పలుకుతున్నదని విమర్శించారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే కే.ఈరన్న జన్మదిన వేడుకలు

అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక మాజీ ఎమ్మెల్యే మద్దెనకుంట ఈరన్న తన నివాసం నందు ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లోని ఎంతోమంది నాయకులు వచ్చి వారి అభిమానాన్ని చాటుకున్నారు వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నానంటూ అన్నారు. అనంతరం వచ్చిన అభిమానులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేసి విందును అరగించారు. వచ్చిన నాయకులందరినీ మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు డాక్టర్ సునీల్ ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ అందరితో ఫోటోలు దిగుతూ అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు. ఇది ఏమైనాప్పటికీ త్వరలోనే మంచి శుభ సందేశాన్ని వింటారని నాయకులను తేజపరుస్తూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమరాపురం మండలానికి చెందిన నాయకులు ఉగ్ర నరసింహ, బి ఎల్ ఆర్ వీరకేతరాయ, జయరామప్ప, కేంచెప్ప, తిమ్మేగౌడ, హేమావతి రంగనాథం, శివన్న, విరుపసముద్రం ప్రకాష్, ఈశ్వరప్ప తదితర నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిలకం మధు ఇంటివద్ద ఘనంగా నూతన సంవత్సర వేడుకలు తరలివచ్చిన జన సేన సైనికులు




ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ : 2026 నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం అభిమానులు నాయకులు శ్రేయోభిలాషులు పార్టీ కార్యకర్తలు లతో శుభాకాంక్షలు తెలియజేయడానికి పార్టీ కార్యాలయం కిక్కిరిసిపోయింది.జనసేన సైనికులు, తరలివచ్చి చిలకం మధుసూదన్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డికి నియోజకవర్గాల ఇన్‌చార్జులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, కార్యనిర్వాహణ కమిటీ సభ్యులు, నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు,అధికారులు శుభాకాంక్షలు తెలియజేయడానికి తరలివచ్చారు. పలువురు నాయకులు గజమాలతో సత్కరించి, కేక్ కట్ చేయించి, మిఠాయిలు పంచుతూ చిలకం మధుసూదన్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, అభివృద్ధితో విరజిల్లాలని చిలకం మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు.

## ఏషియన్ చెస్ ఛాంపియిన్‌ను సన్మానించిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా నుంచి ఏషియన్ చెస్ చాంపియన్ గా నిలిచిన శామ్యూల్ స్టీఫెన్ నోబుల్ గారు అనంతపురం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే గారి కార్యాలయంలో కలవగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు సన్మానించారు. మరిన్నీ విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు.

## నేరాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నాం - ఏ ఎస్పి రోహిత్ కుమార్ చౌదరి



తాడిపత్రి, మేజర్ న్యూస్: నేరాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుం టున్నామని ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన తన కార్యాలయంలో గురువారం 2025 క్రైమ్స్ వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ సంవత్సరం తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలో మట్కా,గంజాయి,క్రికెట్ బెట్టింగ్,దొంగతనాలు, తదితర వంటి ప్రధాన నేరాలు కేసులలో 2024తో పోలిస్తే గణనీయంగా తగ్గాయన్నారు.రౌడీయిజంతో శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని ఉపేక్షించేది లేదని,చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు పోలీస్ శాఖతో కలిసి పనిచేసినప్పుడే శాంతియుత, సురక్షిత సమాజం సాధ్యమవుతుంది. ఏ చిన్న సమాచారం అయినా పోలీసులకు అందించాల అని కోరారు.

## జనసేన అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనసేన నగర కార్యదర్శి, నాగ విశ్వనాథ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసి వరుణ్ ను జనసేన నగర కార్యదర్శి నాగ విశ్వనాథ్ ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరిం చుకుని టిసి వరుణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో వరుణ్ నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ.. క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని విశ్వనాథ్ అన్నారు.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీజేవైఎం నాయకులు

తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి నివాసంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. 2026 నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బీజేవైఎం సోషల్ మీడియా స్టేట్ కో కన్వీనర్ గజ్జల పృధ్వి నాథ్ రెడ్డి జెసి నివాసంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఏపీ ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘం
# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ...



హిందూపురం టౌన్ మేజర్ న్యూస్: హిందూపురం లో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ కు నుతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు,ఉపాధ్యాయ సంఘాలు కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం ఏపీ ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్ విడుదల చేసిన మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ పి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మున్సిపల్ అధ్యక్షుడు సమీవుల్లా, ప్రధాన కార్యదర్శి రాము జిల్లా ఆర్థిక కార్యదర్శి జయకృష? గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి లు జబీవుల్లా వసీం ముద్దుకృష? ఆనంద్ ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ హరీష్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాతృశ్రీ వృద్ధాశ్రమంలో వినోద్ పుట్టినరోజు వేడుకలు

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి సమీపంలోని గాజుల పల్లి వద్ద ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నందు కదిరి పట్టణానికి చెందిన బోర్వెల్ రామ్మోహన్ కుమారుడు వినోద్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధుల మధ్య పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆశ్రమానికి నాలుగు సంవత్సరాల నుంచి మన ఆశ్రమానికి వారి సహాయ సహకారాలు ఎల్లవేళలా మనకు అందిస్తూ అదేవిధంగా ఈ సంవత్సరం కూడా రామ్మోహన్ (భార్య ) విజయలక్ష్మి, కుమారుడు వినోద్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని రామ్మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి పాల్గొన్న వారిలో ఉన్నారు.

## తాగడానికి నీళ్లు కరువయ
# కొంచెం జర చూడండి సారూ..

### డైలీ చూస్తున్న చేద్దాంలే మరెప్పుడైనా?



పరిగి మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా పరిగి మండలం ధనాపురం ఎస్సీ కాలనీలో పైపు లైన్ లోకి వేర్లు వెళ్లడంతో దాదాపుగా 60రోజుల నుంచి తాగునీరు అందడం లేదు పైపులైన్ చేపిస్తే బిల్లు పడుతుందో లేదో అని సర్పంచ్ ఆవేదన ప్రజలు త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతుంటే చూసి హోండా షైన్ ద్విచక్ర వాహనంలో సమస్యలు వీని చేద్దాం లే అని వెళ్ళిపోతాడు మన పంచాయితీ సెక్రెటరీ ఆదినారాయణ సారు! సర్పంచ్ పనిచేపించటినికి సిద్ధంగా ఉన్న బిల్లు పెట్టడానికి అడ్డుపడుతూన్న కింగ్ మేకర్ ఎవరు అన్నది పూర్తిగా ఆమె ఫోటో పెట్టీ మరి మేజర్ న్యూస్ లో మేజర్ గానే పరిగి మండలంలోని 14పంచాయతీలకు సంబందించి స్పెషల్ స్టోరీ పాఠకులకు తెలియజేస్తాం.

## మాల మహానాడు
## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మాల మహానాడు ఉమ్మడి అనంతపురం జిల్లా 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం 1818 జనవరి 1 భీమా కోరేగావ్ శౌర్యా విజయ్ దివాస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుగమంచి శ్రీనివాసులు మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, కోసం 500 మంది మహారులు 28,000 మంది పీశ్య సైన్యం ని ఓడించడం జరిగిందని,ఇందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం అంబేద్కర్ విజయ్ దివాస్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. భారత సైన్యం లో మహర్ రెజ్మెంట్ ఏర్పాటు చేయడం మహారులు పౌరుషనికి ప్రతీక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు కమిటీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి చియేడు రాము,జిల్లా మహిళ అధ్యక్షురాలుసాకే శ్రీదేవి, జిల్లా క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు పొట్టిపాటి రమేష్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు ఇండ్ల రమేష్ బాబు, నగర అధ్యక్షులు మాల సత్య, రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు కర్నాటి విజయ్ కుమార్ ,జిల్లాకార్యదర్శి మాల మల్లి కార్జునకుందుర్పి మండలం అధ్యక్షులు నరసింహులు, నగరఉపాధ్యక్షులు సురేంద్ర, ప్రధాన కార్యదర్శివల్లూరి బాబు, కార్యదర్శిఅనిల్ కుమార్, కోశాధికారి,సలవధి జయరాం,మేడపురం నరసింహులు,ఉరుములు తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## 7న అంబేద్కర్ భవన్‌లో
# సభకు తరలిరండి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భారత కరెన్సీ నోట్లపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముఖచిత్రాన్ని ముద్రించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ భవన్ లో నిర్వహిస్తున్న సభకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మాదిగలు తరలిరావాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ( ఎమ్ హెచ్ పిఎస్) జిల్లా అధ్యక్షులు హెచ్ నాగన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే రామతీర్థ పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని ఉపాధ్యాయ భవన్ లో అంబేద్కర్ భవన్లో నిర్వహించే సభ కరపత్రాలను ఎంహెచ్పీఎస్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం రచించి దేశానికి దిక్సూచిగా నిలిచిన అంబేద్కర్ ను గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని, భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ముఖచిత్రాన్ని నిద్రించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు హెచ్ రామచంద్ర, ఎం హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, జిల్లా నాయకులు కేఎస్ రామన్న, శంకరయ్య, ఆటో నాగరాజు, ధనుంజయ, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే
# సంపూర్ణ ఆరోగ్యం



**రాప్తాడు మేజర్ న్యూస్ :** ప్రజలందరూ ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర? ఆరోగ్యంగా ఉండేందుకు సాధ్యమవుతుందని అనంత రూరల్ ఆది మిల్క్ డైరీ నిర్వాహకుడు కురుబ బుల్లె ఆదినారాయణ, నీలావతి పిలుపు నిచ్చారు. గురువారం నూతన సంవత్సరం వేడుకలు సందర్భంగా ఆకుతోటపల్లి మిల్క్ డైరీలో రూ. 50 వేలు వెచ్చించి స్థానికులకు ఒక్కొక్కరికి 400 గ్రాములు గల నెయ్యి,పాలకోవా ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటేనే ఆర్థికంగా ఎదిగి కుటుంబాలను చక్కదిద్దుకునేందుకు వీలవుతుందన్నారు. పాడి రైతులు పాడి ఆవులను సకాలంలో సంరక్షించి, వ్యవసాయ పొలాల్లో విరివిగా పశు గ్రాసం సాగు చేసి పాడి ఆవులకు అందించి అధిక పాల దిగుబడిని సాధించి ఆర్థికంగా ఎదగాలని కోరారు.కార్యక్రమంలో గ్రామస్తులు,యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బి.యస్ కృష్ణారెడ్డి



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని ప్రముఖ అధికారులకు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది, డా.బి.ఎస్ కృష్ణారెడ్డి గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గుంతకల్లులోని జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి మంజులని మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బి.ఎస్ కృష్ణారెడ్డి, న్యాయవాది ఆర్ బడే సాబ్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా గుంతకల్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి డి.ఎస్.పి శ్రీనివాస్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా నూతన సంవత్సర సందర్భంగా ఉన్నత అధికారులు అయినటువంటి మున్సిపల్ కమీషనర్ నయుం అహ్మద్, సర్కిల్ ఇన్స్పెక్టర్ మనోహర్ నీ తదితర అధికారులను కలిసి శాలువాలతో సత్కరించి, పుష్ప గుచ్ఛలను సమర్పించి అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఆర్ బడే సాబ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులందరు ప్రభుత్వానికి
# ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** ఆర్యవైశ్యులందరు కూటమి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని గుంతకల్ ఆర్యవైశ్యులు తెలిపారు. గుంతకల్ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆర్యవైశ్యులు గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టిల్లు అయిన పెనుకొండ గ్రామాన్ని వాసవి పెనుకొండ గ్రామముగా మార్చి ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేసిన సందర్భముగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, హ్యూమన్ రిసోర్సెస్ మంత్రి నారా లోకేష్ కి గుంతకల్లు ఆర్యవైశ్యుల తరఫున మేము కృతజ్ఞతలు, అభినందనలు తెలియచేసుకుంటున్నాము అని అన్నారు. ఒకటిన్నర సంవత్సరం పరిపాలనలో ఇప్పటివరకు ఆర్యవైశ్యుల కోరికలైన అమ్మ వారి ఆత్మార్పణ దినాన్ని ప్రభుత్వ కార్యక్రమముగా ప్రకటించి, రాష్ట్ర ఆవిర్భావము కొరకు అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జ్ఞాపకార్థము అమరావతిలో ఆరు ఎకరాల స్థలం కేటాయించి, శ్రీ పొట్టి శ్రీరాములు గారి స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తూ, అందులో వారికి 58 అడుగుల విగ్రహాన్ని చేపిస్తున్న సందర్భముగా మా ఆర్యవైశ్యులందరూ ఎప్పటికీ వారికి కృతజ్ఞతా పూర్వకంగానే ఉంటారని, ప్రభుత్వానికి తోడుగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు,రామస్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ లోకేంద్రనాథ్, గుణపుటి చంద్రమౌళి, జయంతి రాకేష్, ఎస్ఎంకె లక్ష్మనారాయణ, జనసేన నాయకులు నంబూరి రవితేజ, పత్తి సర్వేశ్వర ప్రసాద్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

కనగానపల్లి మేజర్ న్యూస్: వైకాపా నేత తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కి కనగానపల్లి మాజీ సర్పంచ్ ఆలమూరుప్ప గౌడ్ ఆధ్వర్యంలో వైకాపా నాయకులు సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలంతా ఆరోగ్యంగా ,సుఖ సంతోషాలతో ఉండాలని మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు నాగేష్, రాము ,నాగార్జున ,నాగన్న లోకేష్ తదితరులు పాల్గొన్నారు .

## అనంత నివాసంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నివాసంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున చేరుకుని అనంతకు శుభాకాంక్షలు తెలియజేశారు. పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ కొత్త ఏడాదిలో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. కూటమిపాలనలో గత ఏడాది అన్నదాతలు అష్ట కష్టాలు పడ్డారని.. జిల్లాలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని తెలిపారు. కొత్త సంవత్సరంలో ఆయన ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# కురుబ కులానికి.. టిడిపి పదవులలో తీవ్ర అన్యాయం..

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో కురుబలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని కురవలు ఆవేదన చెందుతున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల జాబితాను గమనిస్తే, రాష్ట్రంలో దాదాపు 30 లక్షలకు పైగా జనాభా కలిగిన కురుబ సామాజిక వర్గానికి దక్కిన ప్రాధాన్యత శూన్యం . అలాగే అనంతపురం పార్లమెంట్ లో గమనిస్తే అనంతపురం మార్కెట్ యార్డులో గొర్రెలు మేకలు పొట్టేలు వ్యాపారం కీలకం అనేది జిల్లా ప్రజలకు తెలిసిన విషయమే అయినప్పటికీ, కనిసం మార్కెట్ యార్డు చైర్మన్ కానీ డైరెక్టర్ పదవుల్లో కానీ ఒక్క కురుబ కులస్థుడికి కేటాయించకపోవడం చాలా బాధాకరమన్నారు. గొర్రెలు మేకలు ఫెడరేషన్ చైర్మన్ కురుబలకు కేటాయించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ధర్నాలు చేస్తామని కురువ నాయకులు,2014 లో కూడా తెలుగుదేశం పార్టీ మా కుల వృత్తి గోరెలు మేకలు పెంచి పోషించడం అనేది తెలిసి మా కులానికి అన్యాయం చేసి కురుబలకి ఇవ్వకుండా యాదవులకు కేటాయించిన విషయం అందరికి తెలిసిందే. ఇప్పటికైన కురుబల వృత్తి గొర్రెలు మేకలు పోషించడం అనేది గుర్తించి మా కులానికి ఫెడరేషన్ కేటాయించాలని డిమాండ్ చేశారు. వైస్సార్సీపీ , బీజేపీ పార్టీలు కనీసం ఒక్కో అధ్యక్ష పదవిని కేటాయించి కురుబ సామాజిక వర్గాన్ని గౌరవించాయి. కానీ మన వారు కొందరు నమ్ముకున్న టిడిపి పార్టీలో ఈ విస్మరణ ఎందుకని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీలో ఉన్న కులస్థులరా మౌనం వీడి ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి లేదా మనం కార్యకర్తలుగానే మిగిలిపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి కొన్ని రోజుల్లో ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

## ఘనంగా జడ్పిటిసి అనంతరాజు జన్మదిన వేడుకలు



**మడకశిర మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని రోళ్ల మండల కేంద్రంలో గురువారం రొళ్ల జడ్పీటీసీ సభ్యులు అనంతరాజు జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు జెడ్పిటిసి అనంతరాజు కు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు నాయకులు జన్మదిన మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈరలక్కప్ప, నియోజకవర్గ వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్పకు ఘన సన్మానం



**మడకశిర, మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని పలారం గ్రామంలో గురువారం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్పను వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈరలక్కప్పకు నాయకులు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు ఆయనకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంగనాథ, నియోజకవర్గ వైఎస్ఆర్సిపి యువజన విభాగ అధ్యక్షులు శేషాద్రి,క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు నరసింహ, పబ్లిక్ సిటీ వింగ్ అధ్యక్షులు సికిందర్, వాణిజ్య విభాగం అధ్యక్షులు సుధాకర్, పట్టణ వైఎస్ఆర్సిపి యువ నాయకులు ఎస్. బాబు, సీనియర్ నాయకులు లక్ష్మి నారాయణ, చందకచర్ల పంచాయతీ యూత్ అధ్యక్షులు దాసన్న, అశ్వత నారాయణ, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు



**అమరాపురం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్ మరియు వారి సన్నిహితులతో కలిసి ఘనంగా 2026 వ నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు రైతులకు ప్రత్యేక హార్థిక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్లు దాదా పీర్, డాక్టర్ ధనుంజయ, సీఈఓ మంజునాథ్, గురుమూర్తి, డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పే స్వామి, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, టిఎస్టియుసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ మంజన్న, మద్దనకుంట రవి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్ల నూతన సంవత్సరానికి చిట్టి హృదయాల స్వాగతంపాంచజన్య పాఠశాలలో కిండర్ గార్టెన్ డే






**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :**ఆంగ్ల నూతన సంవత్సరానికి పాంచజన్య పాఠశాలలో చిట్టి హృదయాలు హర్షాత్మక స్వాగతం పలికాయి. కిండర్ గార్టెన్ డే వేడుకలు విద్య, సంస్కృతి, సృజనాత్మకతల సమ్మేళనంగా నిలిచాయి. చిన్నారుల చిరునవ్వులు, తల్లిదండ్రుల ఆనందం, ప్రజల కరతాళ ధ్వనులతో పాఠశాల ప్రాంగణం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది.పాఠశాల అధ్యక్షులు పీ ఎస్ శ్రీనివాసులు, కరస్పాండెంట్ డీ ఎస్ నందకుమార్, దీపప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. చిన్నారుల ఆటపాటలు, నృత్యాలు, చిత్రలేఖన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ, "ఎల్ కె జీ, యు కె జి, మొదటి తరగతి విద్యార్థులు సాధారణంగా తమ పనులను తామే చేసుకోవడం కూడా తెలియని వయస్సులో ఉంటారు. అలాంటి వయసులోనే మీ పిల్లలు చదువులో ముందంజలో ఉండటమే కాకుండా, ఆటపాటల్లోనూ ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయం. విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, కళలు, పోటీ పరీక్షల్లో పాల్గొన్నప్పుడే సమగ్ర వ్యక్తిత్వంతో ఎదుగుతారు. ఈ రోజు మీ పిల్లలు చూపబోయే ప్రతిభ మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తుంది" అని పేర్కొన్నారు.చిన్నారుల పాటలు, నృత్యాలు, సృజనాత్మక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఆనందంతో నింపాయి. చదువు మాత్రమే కాకుండా ఆత్మవిశ్వాసం, చురుకుదనం, సృజనాత్మకతను చిన్ననాటి నుంచే అలవర్చడమే పాఠశాల లక్ష్యమని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది.వేడుకల్లో పాఠశాల ఏ డీ లు స్మిత, నందిత, హెచ్ ఎం గాయత్రి, ఏ ఓ భాస్కర్, సూపరింటెండెంట్ విజయింద్ర, ఏ హెచ్ ఎం లు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.చిన్నారుల ప్రతిభా వికాసానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా నూతన సంవత్సర దినోత్సవ వేడుకలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర వేడుకలు గురువారం అనంతపురం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకే ఎంపీడీవో పి దివాకర్ కు డిప్యూటీ ఎంపీడీవో వెంకటరాయుడు, శ్రీధర్ లు, పంచాయతీ అభివృద్ధి అధికారులు యూ.హిదయ తుల్లా, నరేంద్ర, సర్దార్ వలి, మల్లికార్జున, గోవిందరాజులు ,





కార్యాలయ ఉద్యోగులు పండ్లను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ ఆనందును కలిసి నోట్ బుక్కులు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డిపిఓ నాగరాజు నాయుడును గ్రేడ్ 1 పంచాయతీ అభివృద్ధి అధికారి హిదయతుల్లా కలిసి డైరీ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు కూడా అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంట్రాక్టర్ గుండుమల జయప్పకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన యుటిఎఫ్ నాయకులు..



**మడకశిర రూరల్ న్యూస్:** సత్య సాయి మడకశిర మండల పరిధిలోగల గుండుమల గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ తిప్పే స్వామి సోదరుడు కాంట్రాక్టర్ జయప్పకు ఆయన జన్మదినం సందర్భంగా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు ఆయన స్వగ్రామం గుండుమల లోతన నివాసం వద్దకు చేరుకుని కాంట్రాక్టర్ జయప్ప కు అతని సోదరుడు మాజీ సర్పంచ్ చంద్రప్పకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం కాంట్రాక్టర్ జయప్ప కు పూలమాలలతో శాలువా కప్పి సన్మానించి కేక్ కట్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కే భూతన్న కార్యదర్శి డి నరసింహప్ప మడకశిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి,యన్, మాలింగప్ప,వై, జోగప్ప గుడిబండ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివ నాయక్ కదిరప్ప మూలగిరి అప్ప నరసింహారాజు నంజప్ప మహంతెష్,ఈశ్వర్ వెంకటరమణ హనుమంతరాయప్ప,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, ఆర్డీవోలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, ఆర్డీవో బి కేశవ నాయుడు, పలువురు రాజకీయ పార్టీ నాయకులను కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.2026 నూతన ఆంగ్ల సంవత్సరంలో ఎస్సీ,ఎస్టీలకు అన్ని వ్యవస్థలలో సమన్యాయం జరగాలని సమాజంలో ఇతర వర్గాలతో గౌరవం లభించేలా సామాజిక హోదా కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లాలో నూతన ఆంగ్ల సంవత్సరములో ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ,ధన ధాన్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సప్లయర్ శివ, వీడియో శివ ,దొడ్డప్ప ,గోపాల్, నాగమ్మ ,శాంతి, ఓబులమ్మ ,పద్మావతి ,ఎర్రి స్వామి, రాజు కుమార్ ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ సెల్ మండల నాయకులు గంజి నరేష్



**రాప్తాడు మేజర్ న్యూస్:** మండలంలోని తెదేపా నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ఎస్సీ సెల్ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఎస్సీ సెల్ మండల నాయకులు గంజి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు యూ. చిన్న పెద్దన్నలకు గురువారం నగరంలో పలువురు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అపాస్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ నూతన సంవత్సర డైరీ, క్యాలెండరు, స్టిక్కర్ క్యాలెండరు అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి, డీసీఈబీ సెక్రటరీ గంధం శ్రీనివాసులు, ఏపీవో మంజునాథ్ ఆధ్వర్యంలో డి ఈ ఓ కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ సమాజ నిర్మాతలైన గురువులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గత 40 సంవత్సరాలుగా సమాజ శ్రేయస్సు, విద్యా ప్రగతి, ఉపాధ్యాయ సంక్షేమం లక్ష్యాలుగా ఎనలేని సేవ చేస్తున్న అపాస్ కు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆపస్ జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.హర్షవర్ధన్, వై.రామన్న, జిల్లా కార్యదర్శులు ఎస్.ఆదిశేషయ్య , ఎస్. వెంకటేశులు, పీజీ. రమేష్, దాసరి వరదరాజులు, చిక్కీరప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు బి. మలోబన్న, గోపాలప్ప,ప్రభాకర్, మోక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు.. సీఐ కౌలుట్లయ్య



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల సర్కిల్ పరిధిలోని శింగనమల,గార్లదిన్నె, నార్పల మండలాలలోని ప్రజలు, వివిధ పార్టీల నాయకులు,సోదర,సోదరీమణులందరూ నూతన సంవత్సర 2026 వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించుకోవడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎంతో ప్రశాంతంగా నిర్వహించుకున్నారని అందుకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు.అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలు మరియు పోలీస్ శాఖ వారు ఆదేశించిన ప్రకారం నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకున్నందుకు అందరికి మరీ ముఖ్యంగా యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సీఐ తెలిపారు.

## అన్నదాన కార్యక్రమానికి విరాళం



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్** మండల కేంద్రమైన పెద్దవడుగూరు అయ్యప్ప స్వాముల గ్రామోత్సవం మరియు అన్నదాన కార్యక్రమానికి మండల టిడిపి పార్టీ కన్వీనర్ పామిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి 5500 రూపాయల విరాళం అందించినట్లు అయ్యప్ప కమిటీ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం రోజు అయ్యప్ప గ్రామోత్సవం నిర్వహిస్తామని మధ్యాహ్నం ఒంటిగంట నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని సాయంకాలం అయ్యప్ప ఉత్సవమూర్తిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు

## ఘనంగాఅయ్యప్ప స్వామి రథోత్సవం



అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి లో అయ్యప్ప స్వామి రథోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. వందలాదిమంది భక్తులు మాలదారులు ఇందులో పాల్గొన్నారు. తొలుత శంకరే శ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి వారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన రథాన్ని ప్రారంభించారు. ఈ రతాన్ని అగళి లోని మెయిన్ బజార్ పురవీధుల గుండా పోలీస్ స్టేషన్ వరకు లాగా రు. అయ్యప్ప స్వామి సన్నిధిలో వందలాదిమంది భక్తులకు అన్నసంతర్పణ చేశారు. రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించి అయ్యప్ప స్వామి భక్తి పాటలతో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## టిడిపి పాలనలో హిందూపురం ప్రజలకు తీవ్ర అన్యాయం..

### వైసిపి యువ నాయకుడు జుబేర్ మండిపాటు...

హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:– టిడిపి ఆవిర్భావం నుండి హిందూపూర్ నియోజకవర్గం ఆ పార్టీకి కంచుకోటగా మారిందని చెప్పుకుంటున్నారనీ నియోజకవర్గ ప్రజలకు చేసింది శూన్యమని వైసిపి మాజీ జిల్లా జనరల్ సెక్రెటరీ, యువనేత జుబేర్ పేర్కొన్నారు,ఈ సందర్భంగా పట్టణం లో ఆయన క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నియోజక వర్గ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు,జుబేర్ మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా టిడిపి ఎమ్మెల్యే లే గెలుస్తున్నారని స్వర్గీయ ఎన్టీ రామారావు ఎమ్మెల్యే అయ్యి రాష్ట్ర ముఖ్య మంత్రిగా పరిపాలించారని, ఆయన తనయుడు హరికృష్ణ ఎమ్మెల్యే అయ్యి మంత్రిగా మరో తనయుడు ప్రస్తుత ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిసిన ప్పటికీ హిందూపూర్ నియోజకవర్గ ప్రజలకు శాశ్వతంగా నిలిచిపోయే అభివృద్ధి మాత్రం జరగలేదని ఆరోపించారు, గత వైసిపి ప్రభుత్వంలో అప్పటి ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూ పురాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని



ధర్నాలు మౌన దీక్షలు చేపట్టారనీ అదే అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆయన ఇప్పటి వరకు జిల్లా కేంద్రం ఏర్పాటు విషయమే లేదన్నారు,సీఎం చంద్రబాబు నాయుడు కి స్వయానా బావమరిది ఆయన నిజంగా అడిగింటే జిల్లా కేంద్రం సాధించేవారు, టిడిపి పాలనలో హిందూపురం లో ఉన్న ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయని వాపోయారు,ఆర్టీవోఆఫీస్, జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయం ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయాయని, ఆఖరికి రెవిన్యూ డివిజన్ కూడా వేరే ప్రాంతానికి మంజూరు కావడం చోచనీయమన్నారు, ఇలా ఎమ్మెల్యే అభివృద్ధి చూస్తే ప్రజలకు చాలా బాధేస్తుందన్నారు, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపికి మంచి గుణపాఠం చెప్తారని తెలిపారు, గత వైసీపీ ప్రభుత్వంలో హిందూపూర్ నియోజక వర్గం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు రాబోవు కాలంలో మరలా వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అవుతారని తద్వారా హిందూపురం ప్రజలతోపాటు హిందూపురం ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందని జుబేర్ తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా గురువారం నగరంలో ఎస్సీ ఎస్టీ జేఏసీ సాకే హరి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేష్ కు దూశ్యాలువా కప్పి మొక్క ను అంద చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఓబులేష్ మాట్లాడుతూ కొత్త సంవత్సరం ప్రజలకు ప్రజాప్రతినిధులకు, మాజీ ప్రజాప్రతినిధులకు అధికారులకు, అనధికారులకు ,వివిధ కుల సంఘాల ఉద్యమ నాయకులకు పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో చల్లగా ఉండాలని భగవంతున్ని ఎల్లవేళలా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి





మడకశిర,మేజర్ న్యూస్: ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజల మన్నన పొందుతూ, నిజాన్ని నిర్భయంగా వార్తలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తున్న నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను గురువారం తెదేపా సత్యసాయి జిల్లా అధ్యక్షులు, టిటిడి పాలకమండలి సభ్యులు అదేవిధంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా నాయకులు, క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు, యువ నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య నూతన క్యాలెండర్లను ఆవిష్కరించిన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్



**అమరాపురం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో స్థానిక వైకాపా సీనియర్ నాయకులు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సర్పంచ్ వాగేష్ మరియు తోటి సన్నిహితులు నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను రిపోర్టర్ కెంకె ర సిద్దేశ్వర తో కలిసి ఆవిష్కరణ చేసి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి దినపత్రిక రాష్ట్రంలోనే కాకుండా క్షేత్రస్థాయిలో కూడా రోజురోజుకు ప్రజల మందనలు పొందుతూ ముందుకు సాగుతుందని సూర్య కుటుంబ సభ్యులకు కూడా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అనిత ధనుంజయ, మండల బూత్ మేనేజర్ పేట యంజరప్ప, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కార్తీక్, శివరం శివన్న, మాజీ వైస్ ప్రెసిడెంట్ కరియన్న, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు. 39

## నేటి దినపత్రిక సూర్య నూతన క్యాలెండర్లను ఆవిష్కరించిన సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కే నరసింహమూర్తి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, డీలర్ సంఘం అధ్యక్షుడు బంగారు పాల్యం తిప్పేస్వామి, టిఎన్టియుసి నియోజకవర్గ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మంజన్న, రాకేష్ లు నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను రిపోర్టర్ కెంకె ర సిద్దేశ్వర తో కలిసి ఆవిష్కరణ చేసి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి దినపత్రిక రాష్ట్రంలోనే కాకుండా క్షేత్రస్థాయిలో కూడా రోజురోజుకు ప్రజల మందనలు పొందుతూ ముందుకు సాగుతుందని సూర్య కుటుంబ సభ్యులకు కూడా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## ఆలూరు సాంబశివారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

### తెలిపిన వైసీపీ శ్రేణులు, అభిమానులు

**గార్లదిన్నె మేజర్ న్యూస్** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అనంతపురంలోని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి స్వగృహం నందు వైఎస్ఆర్సిపి శ్రేణులు, అభిమానుల మధ్య నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలూరు సాంబశివరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన కణంపల్లి నరేందర్ రెడ్డి ఎంపీటీసీ రామచంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు.భారీ సంఖ్యలో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.గజమాలలతో సత్కరించి పూలబొకేలు అందించారు.వైఎస్ఆర్సిపి శ్రేణులు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసిన ఆలూరు సాంబశివారెడ్డి.వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి & ఎన్నారై కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి.



## ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్లు ఆవిష్కరణ



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గురువారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగిందని ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కృష్ణం మహేష్ కుమార్ తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రీ వాసవిమాత ఆశీస్సులతో క్యాలెండర్లను ఆవిష్కరించడం జరుగుతోందని తెలిపారు. వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీస్సులతో ప్రజలందరూ బాగుండాలని కోరుకుంటూ క్యాలెండర్ ను ఆవిష్క రించినట్లు మహేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు హరినాథ్, సూర్యనారాయణ, జనార్ధన గుప్తా ( బాబు) డిష్ వెంకటేశ్వర్లు, ఆనంద్, రామయ్య, నాగరాజు, పుల్లయ్య, చంద్ర, మహిళా మండలి సభ్యులు సునీత, సంగీతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ



**కళ్యాణ్ దుర్గం టౌన్ మేజర్ న్యూస్:::** అనంతపురం జిల్లా వైసీపీ ఇంచార్జ్ అనంత వెంకటరామిరెడ్డి కు మాజీ ఎంపీ తలారి రంగయ్య నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అనంతపురం జిల్లా వైసీపీ ఇన్చార్జ్ అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాలు మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ప్రతీ కార్యకర్తకు నిత్యం అందుబాటులో ఉంటున్నామని, ప్రతి కార్యకర్తకు వైసీపీ ఆదేశాలను అనుసరిస్తూ పార్టీ బలోపేతానికి, కృషి చేస్తానని మాజీ ఎంపీ తలారి రంగయ్య అన్నారు. జిల్లా ఇంచార్జ్ అన్నివేళలా అందుబాటులో ఉండి నియోజకవర్గ కార్యకర్తలకు, పార్టీ నాయకులకు, అనంత వెంకట్రాం రెడ్డి ఆదేశాలను పాటిస్తామని మాజీ ఎంపీ పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఇంచార్జ్ స్వగృహంలో పుష్పగుచ్చమిచ్చి, ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ సూరి, హనుమంత రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగుల దరఖాస్తుల వివరాలు వెల్లడించిన సీడీపీఓ చల్లా లలిత



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల ఐసిడిఎస్ కార్యాలయం పరిధిలోని శింగనమల,గార్లదిన్నె,బుక్కరాయసముద్రం మూడు మండలాలలో ఖాళీగా వున్న అంగన్వాడీ ఉద్యోగాల కోసం దరఖాస్తులు స్వీకరించినట్లు సీడీపీఓ చల్లా లలిత తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోటంక అంగన్వాడీ సెంటర్ 2 అంగన్వాడి వర్కర్ కోసం ఓసి కి కేటాయించగా 3 దరఖాస్తులు వచ్చాయని,బొమ్మలాటపల్లి అంగన్వాడీ సెంటర్ 2 అంగన్వాడి వర్కర్ కోసం ఓసి కి కేటాయించగా అక్కడ 7 దరఖాస్తులు వచ్చాయని, ఆర్ఎస్ కల్లూరు అంగన్వాడీ సెంటర్ 1అంగన్వాడీ వర్కర్ ఎస్టీ లకు కేటాయించగా 2 దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. అదేవిధంగా అంగన్వాడీ హెల్పర్ కోసం బుక్కరాయసముద్రం అంగన్వాడీ సెంటర్1 బిసిఈ కి కేటాయించగా 3 దరఖాస్తులు వచ్చాయని,శింగనమల అంగన్వాడీ సెంటర్ 3 అంగన్వాడీ హెల్పర్ కోసం బీసీఏ కీ కేటాయించక 9 దరఖాస్తులు వచ్చాయని,రోటరీపురం అంగన్వాడీ సెంటర్1 అంగన్వాడీ హెల్పర్ ఓసి లకు కేటాయించగా 4 దరఖాస్తులు వచ్చాయని, గుజ్జల సరళాదేవి నగర్ అంగన్వాడీ హెల్పర్ కోసం బీసీ బి కి కేటాయించగా ఒకే ఒక దరఖాస్తు వచ్చిందని తెలియజేశారు. చెన్నమరాయనపల్లి అంగన్వాడీ సెంటర్ అంగన్వాడీ హెల్పర్ ఎస్టి లకు కేటాయించగా అక్కడ కూడా ఒకే ఒక దరఖాస్తు వచ్చిందని తెలియజేశారు. చిన్నజలాలపురం అంగన్వాడీ సెంటర్ 2 అంగన్వాడీ హెల్పర్ ఎస్సీ గ్రూప్ 3 కి కేటాయించగా అక్కడ ఎటువంటి దరఖాస్తులు కూడా రాలేదని తెలియజేశారు .ఆర్ఎస్ కల్లూరు 1 అంగన్వాడీ సెంటర్అంగన్వాడీ హెల్పర్ ఈడబ్ల్యూఎస్ కేటాయించగా అక్కడా కూడా అక్కడ ఎటువంటి దరఖాస్తులు కూడా రాలేదని సీడీపీఓ తెలియజేశారు.

# ఆచారాలను పాటించి అర్ధవంతంగా జీవించాలి..

### ఆధ్యాత్మిక వేత్త, పురోహితులు ఆలూరు లక్ష్మీకాంత్ శర్మ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ప్రతిరోజూ మన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచారాలను పాటించి అర్ధవంతంగా జీవించాలని ఆధ్యాత్మిక వేత్త, పురోహితులు ఆలూరు లక్ష్మీకాంత్ శర్మ సూచించారు. స్వామి వివేకానంద హిందువుగా జీవించు.. హిందువుగా గర్వించు.. అని ప్రపంచానికి చాటిచెప్పారు. ఈ లక్ష్యంతోనే రాష్ట్రీయ స్వయం సేవకంగా వందేళ్లలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా హిందూ సమ్మేళనం గురువారం నగరంలోని నాయక్‌నగర్‌లో గల మారమ్మ దేవాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆధ్యాత్మిక వేత్త, పురోహితులు ఆలూరు లక్ష్మీకాంత్ శర్మ, నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి, ముఖ్య వత్తగా పూజారి చంద్రీబాయ్, ఆర్ఎస్ఎస్ ప్రాంత సంపర్క ప్రముఖులు, అడ్వకేట్ ఆలూరు రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంత్ శర్మ మాట్లాడుతూ.. ప్రతిరోజు ఆచారాలను పాటించి వారి జీవితాన్ని అర్ధవంతంగా జీవించాలంటూ వాటి అర్థాన్ని తెలిపారు. నిర్మలమురళి మాట్లాడుతూ.. దేశ ప్రగతికి స్త్రీ శక్తి ఎంతో ముఖ్యమని, కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడానికి స్త్రీ యొక్క పాత్ర ఎంతో విశిష్టమైందని, నవ సమాజాన్ని నిర్మించడానికి స్త్రీయే ప్రధాన కారణం అని తెలిపారు. రాఘవేంద్ర మాట్లాడుతూ.. పంచ పరివర్తనకు సంబంధించి దేశీయ వస్తువులను వాడాలని, హిందువుల ఐక్యతను చాటాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణాన్ని రక్షించాలని, సోదరభావంతో మెలగాలని వారు సూచించారు. కార్యక్రమంలో కార్యనిర్వహకులు భాస్కర్ నాయక్, ఆంజనేయులు, హేమంత్, లిఖిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు





**అగళి మేజర్ న్యూస్ :** మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, కి తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, కి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు, ప్రజలు గురువారం 2026 నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. పూలమాల లు గజమాలలు, బొకే లు అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్, మండల పార్టీ కన్వీనర్ తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి, డైరెక్టర్ పి. శివప్ప. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లు కేంచుయాదవ్, శివరాములు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్, మాజీ ఎంపీపీ బసవరా జు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ కార్పొరేషన్ ఈడి




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర వేడుకలలో భాగంగా గురువారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ను జిల్లా మైనార్టీ కార్పొరేషన్ ఏడి, బీసీ కార్పొరేషన్ ఈడీ జి. రామసుబ్బారెడ్డి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ, బీసీ కార్పొరేషన్ కార్యాలయాల అధికారులు, ఉద్యోగులు సిబ్బంది ఉన్నారు.

## నిత్యసురభి ట్రస్ట్ విద్యార్థికి సాయం..



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి చేతుల మీదుగా విష్ణువర్ధన్ అనే విద్యార్థికి సహాయం అందించారు. శివారు ప్రాంతానికి చెందిన విష్ణువర్ధన్ ఎంఎస్సి చదువుతున్నాడు. ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయింది. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఈ విద్యార్థికి రూ. 5వేల నగదుతోపాటు నూతన దుస్తులు, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వటానికి పుస్తకాలు, ఇలా మొత్తం రూ. 10 వేల ఖర్చుతో ఇవ్వటమైనది. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్ వారి అమ్మ రత్నాదేవి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి సహకారం అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాధాస్వామి పాఠశాలలో నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ



**కుందుర్పి(మేజర్ న్యూస్)** మండలకేంద్రంలోని శ్రీరాధాస్వామి విద్యాలయం (ఇంగ్లీష్ మీడియం )లో గురువారం నూతన సంవత్సరపు క్యాలెండర్లను విడుదల చేశారు. గురువారం స్కూల్ లో ప్రధానోపాధ్యాయు రాలు సుశీలరాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకలలో కేక్ కట్ చేసి సంబరాలుచేసుకున్నారు. అనంతరం పాఠశాల పేరుతో ప్రతివిద్యార్థికి అందించేందుకు తయారుచేసిన క్యాలెండర్లను పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో కలిసి విడుదల చేశారు. అనంతరం విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రంగనాయకులు, దిలీప్ కుమార్, హనుమంతరాయుడు, యామిని,ఉమాదేవి,తేజస్విని, హరిత,ప్రతిభ,మౌనిక,మీనాక్షి కేరళ ఉపాధ్యాయులు ప్రణీత దయల్,షైనీదయల్ విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంపై వైసీపీ దాడులు

# సహించేది లేదు...

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**శింగనమల,మేజర్ న్యూస్:** శింగనమల నియోజకవర్గంలోని యల్లనూరు మండల కేంద్రంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యక్ష దాడులకు పాల్పడి శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం అత్యంత విచారకరమని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ప్రజాస్వామ్య విలువలకు లోబడి వ్యవహరించాల్సిన సమయంలో, వైసీపీ వారు హింసాత్మక మార్గాలను ఎంచుకోవడం దురదృష్టకరమని తెలిపారు. గతంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా యల్లనూరు మండలంలో విచక్షణ రహితంగా జంతుబలి నిర్వహించిన ఘటనను ఖండిస్తూ టీడీపీ కార్యకర్తలు శాంతియుతంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆ విషయాన్ని మనసులో పెట్టుకొని, ప్రతీకార ధోరణితో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఈ దాడులకు పాల్పడ్డారని తెలుస్తోందని అన్నారు. ఇది పూర్తిగా ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఈ ఘటనలో వైసీపీ వారు టీడీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడటంతో పలువురు గాయపడగా, వారిని అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. ఈ ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే పోలీసు, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని, యల్లనూరు మండలంలో శాంతి భద్రతలు కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. శాంతియుత రాజకీయ వాతావరణాన్ని చెడగొట్టే విధంగా వ్యవహరించిన వైసీపీ నాయకులు, కార్యకర్తలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. యల్లనూరు మండల ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, శాంతి భద్రతలు కాపాడటమే కూటమి ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ భరోసాని కల్పించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం శుభ సందర్భంగా, తెలుగుదేశం పార్టీ మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమీ సోమశేఖర్ ని, మున్సిపల్ ఆఫీస్ లోని చైర్పర్సన్ ఛాంబర్ లో, కేక్ కట్ చేసి, నూతన సంవత్సరపు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ అధికారులు, మెప్మా అధికారులు, పంప్ హౌస్ కార్మికులు,శానిటేషన్ కార్మికులు, మర్యాదపూర్వకంగా కలిసి, చైర్ పర్సన్ కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఘనంగా ఎమ్మెల్యే కందికుంట జన్మదిన వేడుకలు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు గురువారం కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కట్ చేశారు. ఈ సందరరేగా టిడిపి నాయకులు మాట్లాడుతూ కదిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకత్వం బలోపేతం చేస్తామని నినాదాలు చేశారు. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీరాములు నాయుడు, సొసైటీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ రవిశంకర్, మాజీ జెడ్పిటిసి కెపి అంజనప్ప నాయుడు, భాష, పాలగిరి భాష, నరసింహులు, ఎం. రవి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు టీచర్స్ ఎమ్మెల్సీ కల్పలత రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డీకే బాబు



తలుపుల, మేజర్ న్యూస్: తలుపుల పంచాయతీ నంగివండ్లపల్లి నందు వైయస్సార్సీపి క ృష?, గుంటూరు టీచర్స్ ఎమ్మెల్సీ కల్పలతరెడ్డిని గురువారం తలుపుల మండల కన్వీనర్ డీకే బాబు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు కలిసి పుష్పగుచ్ఛ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిఎస్ సూర్యనారాయణ రెడ్డి, వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు ఆవుల వివేకానంద రెడ్డి, మౌలా, సంతోష్, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బత్తల హరిప్రసాద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ శ్రేణులు



కదిరి అర్బన్, మేజర్ న్యూస్: వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ కు వైసీపీ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కదిరి రూరల్ పరిధిలోని కుమ్మర వాండ్ల పల్లి లోని వారి స్వగ ృహం నందు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి డాక్టర్ బత్తల హరిప్రసాద్ పుష్పగుచ్ఛాలు, పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కో ఆప్షన్ నెంబర్ మృతి సంతాపం తెలిపిన వైసిపి నాయకులు





లేపాక్షి మేజర్ న్యూస్: లేపాక్షి మండల కో ఆప్షన్ నెంబర్ బషీర్ గుండెపోటుతో జనవరి ఒకటో తేదీన తెల్లవారుజామున మూడు గంటల సమయంలో మ ృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఈ విషయాన్ని తెలుసుకున్న హిందూపురం వైసిపి సీనియర్ నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి , కన్వీనర్ ని సార్ , వైస్ ఎంపీపీ అంజన రెడ్డి తదితరులు వారి కుటుంబాన్ని మొదట పరామర్శించారు , ఆ తర్వాత జడ్పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి , సర్పంచ్ ఆదినారాయణ సీనియర్ నాయకులు నారాయణస్వామి, ఇతర నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది వైసిపి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు.





## రమేష్ గౌడ్ స్వగృహంలో

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



శుభాకాంక్షలు తెలియజేసిన పలు సంఘాల నాయకులు..22 ఏళ్ల ప్రజా జీవితంలో నా వెన్నంటి ఉన్న ప్రతి ఒక్కరికీ అభినందనలువైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి వైయసార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ స్వగృహంలో నూతన సంవత్సర సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన స్వగృహానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు విచ్చేసి బీసీ రమేష్ గౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. 22 ఏళ్ల ప్రజా జీవితంలో నా వెన్నంటి ఉన్న అన్నదమ్ములకు, నాయకులు, ప్రతి ఒక్కరికీ ఈ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆ దేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరారు. భవిష్యత్తులో మీరు చూపించే ప్రేమ, ఆప్యాయతలకు ఎల్లవేళలా రుణపడి ఉంటూ.. ఈ సమాజ అభివృద్ధికి ఎప్పుడూ కృషి చేస్తానని తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో బాగుండాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎస్సీ సంఘాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, వైసీపీ నాయకులు, వివిధ సంఘాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**నూతన సంవత్సరంలో ప్రజలు బాగుండాలి..**
**ఎస్సీ జన సంఘం నాయకులు దాసగానిపల్లి కుల్లాయప్ప**

ఈ నూతన సంవత్సరంలో రాష్ట్రంలోని ప్రజలు బాగుండాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా జీవితం ముందుకు సాగాలని ఎస్సీ జన సంఘం నాయకులు దాసగానిపల్లి కుల్లాయప్ప కోరారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజల సమస్యలు తీర్చే విధంగా ప్రభుత్వాలు పాటుపడాలని కోరారు. ప్రతి సంవత్సరం బీసీ రమేష్ గౌడ్ స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు జరపడం చాలా సంతోషమని తెలియజేశారు. బీసీ రమేష్ గౌడ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి అండనా నిలుస్తారని తెలియజేశారు. బీసీ రమేష్ గౌడ్ రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామని తెలిపారు.

**నూతన సంవత్సరంలో ప్రజలు సంతోషాలతో జీవించాలి..**
**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు:**

నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్ బాబు పేర్కొన్నారు. బీసీ రమేష్ గౌడ్ అనే వ్యక్తి యువతకు ఆదర్శమని, అలాంటి వ్యక్తులను చూసి మాలాంటి వాళ్లు కూడా ఎదగడం జరిగిందన్నారు. బీసీ రమేష్ గౌడ్ 22 ఏళ్ల జీవింతో బీసీ కుల సంఘాల్లో ఎన్నో సేవలు అందించి అంచలెంచలుగా ఎదుగుతూ ఉన్నతమైనటువంటి పదవుల్లో ఉన్నాడన్నారు. బీసీ నాయకుడెఎన బీసీ రమేష్ గౌడ్‌కు ఎమ్మెల్యే టికెట్ కల్పించి శాసనసభల్లో బీసీల గళం వినిపించేలా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం కల్పించాలని కోరారు. బీసీ రమేష్ గౌడ్ స్వగృహంలో నిర్వహించిన నూతన సంవత్సరం వేడుకలను వివిధ పార్టీ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు వచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషమన్నారు.

**బీసీ రమేష్ గౌడ్ ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే మా కోరిక.. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ గౌడ్**

బీసీ రమేష్ గౌడ్ ఉన్నత స్థానంలో చూడాలన్నదే తమ కోరిక అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ గౌడ్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీసీ రమేష్ గౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీల ఉద్యమ కారుడు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ జాతులన్నింటినీ ఏకం చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న బీసీ రమేష్ గౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీ రమేష్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేసేందుకు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. రానున్న రోజులలో బీసీ రమేష్ గౌడ్ ప్రజా ప్రతినిధిగా ఎదిగి ప్రజాసేవలో నిలిచే శక్తిని ఆ భగవంతుడు కల్పించాలని దేవున్ని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిసి అనిల్, బీసీ సంపంగి గోవర్ధన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, జిల్లా సెక్రటరీ కోటి రామాంజి, జిల్లా యువజన అధ్యక్షుడు మనోజ్ కుమార్, జిల్లా బీసీ విద్యార్థి అధ్యక్షుడు కేశవ్ కుమార్, విద్యార్థి నగర అధ్యక్షుడు భరత్ యాదవ్, యువజన నాయకుడు గౌతమ్, కోటి రామాంజి, శివ ప్రసాద్ ఆచారి, శంకర్ గౌడ్, శోభనాచారి, మల్లికార్జున్ గౌడ్, జయా చారి, చిట్టేకార శీను, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు రాజు నాయక్, తిరుపతి నాయిడు, శోభన్, శివ బాల, శోభ,రిలాక్స్ నాగరాజు కార్పొరేటర్ కుల్లాయప్ప, వైస్సార్సీపీ యువజన నాయకులు హేమ కిరణ్, లబ్బే రాఘవ, వెంకటేశు లు, నరేంద్ర, తేజ, గణ, వంశీ, దూదు, వెంకీ, పృథ్వి, ఈడిగ సంఘం నాయకులు పాలచర్ల ఆదినారాయణ, ఈశ్వరయ్య, శివరావు, లక్ష్మీనారాయణ, రేణుక ఎల్లమ్మ సొసైటీ అధ్యక్షులు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి హరిబాబు, మల్లికార్జున, రామ్మోహన్ గౌడ్, రఘురామయ్య గౌడ్, స్వరూప్ కుమార్ గౌడ్, రమణయ్య గౌడ్, చిగిచెర్ల ఫణి గౌడ్, శివానంద గౌడ్, నారాయణస్వామి, నార్పల రవీంద్ర, నార్పల రాము, నక్కల చంద్ర సూరి గౌడ్, వడ్డీపల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండ లో నూతన సంవత్సరం రోజున రొళ్ళ జెడ్పిటిసి అనంతరాజు జన్మదిన వేడుక



**గుడిబండ మేజర్ న్యూస్:-** గుండిబండ మండలం లో రొళ్ళ జడ్పిటిసి అనంతరాజు జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రొళ్ళ జడ్పిటిసి అనంతరాజు జన్మదిన వేడుక కు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో గుడిబండ జడ్పిటిసి బి న్ భూతరాజు ఎల్ కే నరసింహప్ప మోపురుగుండు చంద్రశేఖర్ కొంకల్ శివకుమార్ తాళికెర సర్పంచ్ రంగస్వామి రాళ్లపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణ, వీరి ఆధ్వర్యంలో వైయస్సార్సీపీ అనంతరాజు జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పటాకులు తేల్చి పెద్ద ఎత్తున ఘనంగా జన్మదిన వేడుకను నిర్వహించారు. అలాగే అందరికీ అనంత రాజన్న నూతన సంవత్సర సంవత్సరాలు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్‌ను
# కలిసిన బిల్లే ముత్యాలప్ప..

**రామగిరి మేజర్ న్యూస్:** నూతన సంవత్సరం సందర్భంగా గురువారం ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డిను రామగిరి మండల సింగల్ విండో అధ్యక్షుడు బిల్లే ముత్యాలప్ప మరియు యం సి పల్లి పంచాయతీ తెలుగుదేశం నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగినది. పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.




## వైయస్సార్ టి ఎఫ్ నూతన సంవత్సరం
# క్యాలెండర్ ఆవిష్కరించిన డీఈవో

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, డిప్యూటీ డిఇఓ మల్లారెడ్డి, వైయస్సార్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓబుళపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ స్వామి లు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అల్తాఫ్ హుస్సేన్, అనంతపురం జిల్లా అధ్యక్షులు వీరాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి త్యాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అపుస్మ క్యాలెండర్ ఆవిష్కరించిన
# డీఈఓ ప్రసాద్ బాబు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ అసోసియేషన్ క్యాలెండర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, డిప్యూటీ డీఈవోలు శ్రీనివాసరావు మల్లారెడ్డి, అపుస్మ రాష్ట్ర కోఆర్డినేటర్ కుసుమ పుల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ స్కూల్స్ యజమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నాయుడు, జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి రవిశంకర్ ప్రసాద్, నాగరాజు, సూర్యనారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి అన్వర్ సుగుణాకర్ రామచంద్రారెడ్డి రఘునాథ్ మోహన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ రామ్మూర్తి అంజనీరెడ్డి, లోకనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ధర్మవరం రూరల్ జనవరి 01 మేజర్ న్యూస్ ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి ధర్మవరం రూరల్ మండలం నుంచి ప్రజలు, బీజేపీ పార్టీ నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వచ్చిన వారు హరీష్ బాబు ని పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించి, పుస్తకాలు, పెన్నులు, పూల మొక్కలు, ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. . ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ...., నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలు, కొత్త అవకాశాలను తీసుకురావాలి. ధర్మవరం నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలతో, పార్టీ శ్రేణుల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింత కట్టుబాటుతో పని చేస్తాం. ప్రజలకు మరింత చేరువగా ఉండే విధంగా సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తాం అని తెలిపారు... ఈ కార్యక్రమంలో గొట్లూరు చంద్ర,మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, అంగజాల రాజు, పోతుల నాగేపల్లి లక్ష్మీనారాయణ, నేలకోట నంద నాయక్,చిరంజీవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.





# కమిషనర్ బాలస్వామికి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెలువ



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామికి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఆయన చాంబర్లో పలువురు కమిషనర్ బాలస్వామిని కలిసి పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.